www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 9 జూలై 2025
సంపుటి :07 సంచిక : 43 , పేజీలు : 12 వెల:రూ.5/-




## కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయి..

- కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహారం ఏమైంది...?
- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 08:**
తెలంగాణలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు రెండు కూడా ఈ రాష్ట్రంలో ప్రజా సమస్యలు చర్చకు రావద్దని , సమస్యలను పక్కదారి పట్టించే విధంగా రాజకీయ సవాళ్లతో ఒకరిపై ఒకరు మీడియా వేదికగా విమర్శించుకుంటున్నారనీ అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం రోజున అదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ శాసనసభకు నరేంద్ర మోడీ వస్తాడా కిషన్ రెడ్డి వస్తాడా చర్చిస్తామని అంటున్నారు. రాష్ట్ర

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



**న్యూఢిల్లీ,జూలై8( వెలుతురు):**
న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌తో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది


- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ




**మహబూబాబాద్,జూలై8( వెలుతురు):**
బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు,

## రాముడి జన్మస్థలం నేపాల్

- శివుడూ..విశ్వామిత్రుడు కూడా మావారే
- నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు



**ఖాట్మండ్,జూలై8( వెలుతురు):**
శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని

## ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ఫోకస్

- జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి తో కలిసి ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ పార్లమెంట్ ఇంచార్జి ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, పార్టీ జిల్లా అబ్జర్వర్లతో సమావేశం..
- ఎఐసిసి ఆదేశాల మేరకు ఈనెల 15 వ తేదీ లోపు జిల్లా కార్యవర్గం పూర్తి చేసేలా కసరత్తు..



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అభివృద్ధి సంస్థాగత నిర్మాణం పై పీసీసీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించారు. జిల్లా ముఖ్య నేతలు, పీసీసీ నియమించిన పార్లమెంట్ ఇంచార్జి లు ,జిల్లా పార్టీ అబ్జర్వర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 15 లోపు గ్రామ

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

- ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా




## అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు

- డైరెక్ట్ ఎమెల్యే అయినోడికి రాజకీయాలు ఏం తెలుసు
- పదేళ్లు పాలన వెలగబెట్టిన వారి చరిత్ర ప్రజలకు తెలుసు
- రేవంత్‌ను గోకుడు ఎందుకు...తిట్టు తినడమెందుకు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ



## మరో రికార్డుకు సిద్ధమైన బండి సంజయ్....

- నేటి నుండి మోదీ కానుకగా 20 వేల సైకిళ్ల పంపిణీ షురూ...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల అందజేత
- అంబేద్కర్ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు...
- బండి సంజయ్ తోపాటు హాజరుకానున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఉన్నతాధికారులు
- నెలరోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్ల పంపిణీ పూర్తి
- తొలిరోజు కరీంనగర్ టౌన్ టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి
- ప్రతి విద్యార్థినీ, విద్యార్థికి సైకిళ్లను అందజేసే బాధ్యత కలెక్టర్ ద్వారా విద్యాశాఖ అధికారులకు అప్పగింత
- ప్రతి ఏటా బర్త్ డే సందర్భంగా విస్తృత సేవా కార్యక్రమాలతో ప్రజాసేవకే అంకితమవుతున్న బండి సంజయ్
- గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు మెడిసిన్స్, మెడికల్ ఎక్విప్ మెంట్స్, అంబులెన్స్, ఫ్రీజర్స్ సహా వైద్య పరికరాల అందజేత
- రూ.కోట్ల విలువైన ఆధునాతన ఎక్విప్ మెంట్లను సైతం ఇటీవల అందించిన కేంద్ర మంత్రి



**కరీంనగర్ వెలుతురు జూలై 08:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ వేదికగా మరో మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ రేపటి నుండి ఉచితంగా సైకిళ్లను అందించనున్నారు. మొత్తం 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు బ్రాండెడ్ సైకిల్ కంపెనీకి ఆర్డర్ కూడా ఇచ్చారు. సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) ఫండ్స్ ను చెల్లించి ఈ మొత్తం సైకిళ్లను కొనుగోలు చేశారు. ఒక ప్రజా ప్రతినిధి తన నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఇప్పటి వరకు ఎక్కడా జరగలేదు. ఆ క్రెడిట్ బండి సంజయ్ కే దక్కబోతోంది. ఈ సైకిళ్ల పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం



## సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

- సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు
- ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలరు సాగునీటి సౌకర్యం
- వృధాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి
- శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
- రైతు సంఘాలతో సమీక్ష..మల్లన్నకు ప్రత్యేక పూజలు
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు




**శ్రీశైలం,జూలై8( వెలుతురు):**
రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన

## మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలు సిగ్గుచేటు
- సభ్యసమాజం ఛీత్కరించుకునేలా ప్రసన్న తీరు
- మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్
- వైకాపా నేతలకు మహిళలంటే గౌరవం లేదన్న లోకేశ్



(మొదటి పేజీ తరువాయి..)

# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్–జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ– అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు– చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ– కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు– చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు–ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## రాముడి జన్మస్థలం నేపాల్

వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్ఠి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.

## ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ఫోకస్



,మండల, జిల్లా నూతన కార్యవర్గాలను పూర్తి చేసేలా కసరత్తు నిర్వహించారు. ఇప్పటికే గ్రామ , మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గానికి సంబంధించి గతంలో అప్లికేషన్ లు తీసుకున్న ఆశావహుల జాబితా పై స్థానిక ఎమ్మెల్యేలు ,పార్టీ ముఖ్య నేతలు, జిల్లా అబ్జర్వర్ల సమక్షంలో వారికి పీసీసీ జిల్లా ఇంచార్జి ఇంటర్వ్యూ లు నిర్వహించి తుది జాబితా ఫైనల్ చేయనున్నారు.ఒక్కో మండలానికి ముగ్గురు పేర్లు అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షులు పేరు ఇతర కార్యవర్గ పేర్లు ప్రకటించనున్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు జిల్లా నూతన కార్యవర్గంలో యువత కు ప్రాధాన్యత ఇవ్వడంతో మహిళలకు పెద్ద పీట వేయాలని సూచించారు. సామాజిక సమీకరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు నూతన కార్యవర్గంలో అవకాశం కల్పించాలని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న మూడు డిసిసి ల పరిధిలో మెదక్ , సంగారెడ్డి ,సిద్దిపేట జిల్లాలో ఈనెల 11 తర్వాత పర్యటిస్తానని పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ తెలిపారు... రేపు మెదక్ జిల్లా ముఖ్య నేతలు ,10 నియోజకవర్గాల ఇంచార్జిలు , అబ్జర్వర్లతో మరోసారి సమావేశం కానున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ , సిద్దిపేట ,సంగారెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి, ఆంజనేయులు గౌడ్,పార్టీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,మెట్టు సాయికుమార్ , చనగాని దయాకర్ ,మెదక్ , జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి లు పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాయిద్ అలంఖాన్ ,బండి రమేష్ , జనరల్ సెక్రెటరీ లు జగదీశ్వర్ గౌడ్ , దార సింగ్ ,ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయి..

ముఖ్యమంత్రి కి చెప్పదలుచుకున్నదొకటే తెలంగాణ శాసనసభకు ప్రధాన మంత్రి రాగలడా ముఖ్యమంత్రి కి తెలియదా ...?అసెంబ్లీలో మేము స్పష్టంగా అడిగాము కూలిన కాళేశ్వరం ఏమైంది, ఫోన్ ట్రెపింగ్ వ్యవహారం ఏమైంది...?కాళేశ్వరంలో అక్రమంగా సంపాదించిన సొమ్మంతా విదేశాలకు వెళ్ళింది గతంలో మీరు సిబిఐ ఎంక్వైరీ గురించి మాట్లాడారు అది ఏమైంది...?ఆరోజు ప్రభుత్వం శాసనసభలో సమాధానం చెప్పకుండా నువ్వు ఏడ్చినట్టు చేయు నేను కొట్టినట్టు చేస్తా అంటూ ఇరు పార్టీలు వ్యవహరిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా శాసనసభ సాక్షిగా చెప్పిండు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది అని. ఇతర మంత్రులు చెబుతూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం నయా పైసా ఇవ్వడం లేదు అనడం ఇందులో ఏది నిజం చెప్పాలి. అసలు మంత్రివర్గంలోని ఇంత తేడా ఉంటే ఎట్లా ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తుందో వాళు సమాధానం చెప్పాలి.లి మీరు విమర్శలు మాని ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయండి, లి ఏమైంది మీ హామీ ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇచ్చిన హామీ, ఏ ఒక్క మహిళకు అయినా 2500 మీరు ఇచ్చారా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి. కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలు సరిపోతలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు తులం బంగారం అదనంగా పెడతాము అన్నారు, ఏమైంది నీ తులం బంగారం పెళ్లి చేసుకున్న జంటలకు తల్లిదండ్రులకు మీరు సమాధానం చెప్పాలి. డిగ్రీ చదువులు చదివే యువతులకు స్కూటీలు ఇస్తామన్నారు, ఎస్సీ ఎస్టీ మహిళలకు విద్యా బరోసా పేరు మీద ఐదు లక్షల స్కాలర్షిప్ ఇస్తామన్నారు కానీ ఐదు లక్షలు పెట్టిపోయినాయో తెలియదు కానీ కనీసం ఫీజు రియంబర్స్మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. మీరు ప్రజలను మభ్యపెట్టిండ్రు మీరు చెప్పిన హామీలను ఏ ఒక్కటి కూడా నిలబెట్టుకునే పరిస్థితిలో లేరు. లి ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను తప్పించుకోవాలని ప్రజల ఆగ్రహాన్ని డైవర్ట్ చేయడానికి ఒకరిపై ఒకరు మీడియా వేదికగా సవాళ్లు ప్రతి సవాళ్లు చేసుకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు ప్రతిపక్ష నాయకులు శాసనసభ సమావేశాలు పెట్టమని చెప్తే పెట్టమంటారు, శాసనసభ సమావేశాలు నిర్వహించే ది ప్రభుత్వం యొక్క బాధ్యత. గత పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినటువంటి బిఆర్ఎస్ పార్టీ అన్ని అక్రమాలు చేసిందని మీరే చెప్పారు కదా లక్షల కోట్లు విదేశాలకు తరలి వెళ్ళింది అని చెప్పారు కదా భారతీయ జనతా పార్టీ ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది వెంటనే శాసనసభ సమావేశాలు నిర్వహించండి.లి దానిలో పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ వాళ్లపై చర్చిద్దాం, 18 నెలలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చ పెడదాం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నుండి ఈ రాష్ట్రంలో జరిగిన స్కాములపై చర్చ పెడదాం, ప్రాజెక్టుల పైన చర్చిద్దాం, ఈ రాష్ట్రం ఇన్ని వేల కోట్ల అప్పుల పాలు ఎందుకు అయిందో దానిమీద చర్చిద్దాం. ఈరోజు ప్రతిపక్ష పార్టీలకు శాసనసభలో వీటన్నింటిపై చర్చ చేసే అవకాశం ఇవ్వండి. గత ప్రభుత్వం చేసిన అవినీతి మీద ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద భారతీయ జనతా పార్టీ నిలదీసే ప్రయత్నం చేస్తే మంత్రులందరూ కూడా మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసినటువంటి కేటీఆర్ గారు ముఖ్యమంత్రి వస్తావా నేను తయారు ఉన్నాను అంటాడు , ప్రజలు అమాయకులు అనుకుంటున్నారా ఒక ఎమ్మెల్యే ప్రెస్ క్లబ్ కు వెళ్లి చర్చిస్తాను అంటే ముఖ్యమంత్రి వస్తాడ, పేపర్లలో మీ ఫోటోలు రావాలి మీడియాలో మీ మొకాలు కనిపించాలి కేవలం మీడియా మేనేజ్మెంట్ తోనే రాజకీయాలు నడపాలని ఈ రెండు పార్టీలు కూడా నాటకాలు ఆడుతున్నాయి. మేము ప్రభుత్వానికి చెప్పదలుచుకున్నాం.

10 సంవత్సరాలు జరిగిన అవినీతి తవ్వి తీసి జైలుకు పంపిస్తామన్నారు కదా, ఫోన్ టాపింగ్ ద్వారా, హవాలా ద్వారా లక్షల కోట్లు విదేశాలకు తరలించిన వాళ్లని కటకటాలకు పంపిస్తామని ముఖ్యమంత్రి గారు ఆరోజు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యునిగా ఈ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మాట్లాడిన మాటలు ఏమయ్యాయి. 18 నెలలు గడిచిన విచారణ పేరుమీద కాలం గడుపుతున్నారు. ఐదు సంవత్సరాలు మీరు విచారణలే చేస్తే ఈ దోషులకు శిక్షలు పడేటప్పుడు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి. లి కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్త శుద్ధి ఉంటే ఈ ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే శాసనసభ సమావేశాలు పెట్టండి. లి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి ఈ రాష్ట్రానికి ఏం సాయం చేసిందో ఏ పథకానికి ఎన్ని లక్షల కోట్లు ఇచ్చిందో మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. లి నిన్ను ఇబ్బందులకు గురై, 1200 మంది త్యాగాలు అర్పించి ఈ తెలంగాణ తెచ్చుకున్న మనం కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ ఈ రెండు పార్టీల వల్ల ఈరోజు ఈ తెలంగాణ తెచ్చుకున్న తర్వాత కూడా నష్టపోతున్నది తెలంగాణ అభివృద్ధి ముందుకు పోలేక పోతుంది దానికి ఈ రెండు పార్టీలే కారణం. ఈ మీడియా ద్వారా సవాళ్లు ప్రతి సవాళ్లు పక్కన పెట్టి ప్రజాసంక్షేమంపై దృష్టి పెట్టవలసిందిగా, శాసనసభను సమావేశపరచవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో బిజెపి నాయకులు లాలమున్న మయూర్ చంద్ర జోగు రవి ఆకుల ప్రవీణ్. విజయ్ కుమార్ రాజేష్ కరుణాకర్ రెడ్డి రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే




**హైదరాబాద్,జూలై8( వెలుతురు):** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷–చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# మరో రికార్డుకు సిద్ధమైన బండి సంజయ్....



వేదిక కాబోతోంది. ఇందుకోసం స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత కరీంనగర్ టౌన్ లో టెన్త్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు బండి సంజయ్ బుధవారం ఉదయం 11 గంటలకు తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేయబోతున్నారు. మొత్తం 21 స్టాల్స్ ను ఏర్పాటు చేసి రంగు రంగుల బెలూన్లు, షామియానాలతో వాటిని అందంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంసహా పలువురు ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు హాజరుకానున్నారు. మరోవైపు ప్రతి విద్యార్థికి ఈ సైకిల్ ను అందించాలనే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ బాధ్యతను జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. కలెక్టర్ ద్వారా డీఈఓ, ఎంఈవో స్కూళ్ల వారీగా ఎంత మంది విద్యార్థులున్నారనే జాబతాను సిద్ధం చేసిన అధికారులు ఆ మేరకు సైకిళ్లను ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. నెల రోజుల్లో ఈ సైకిళ్ల పంపిణీ పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే ప్రతి విద్యార్థినీ, విద్యార్థికి ఈ సైకిల్ ను అందజేయాలని కలెక్టర్ ను కోరారు.

### టెన్త్ విద్యార్థుల కష్టాలను తొలగించేందుకే సైకిళ్ల పంపిణీ...

ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత కూడా స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారనే విషయం బండి సంజయ్ కుమార్ దృష్టికి వచ్చింది. వేల రూపాయలు వెచ్చించి సైకిళ్లు కొనే స్తోమత ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలకు లేదని గ్రహించిన బండి సంజయ్ సీఎస్సార్ ఫండ్స్ ను సేకరించి 20 వేల సైకిళ్లను కొనుగోలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కానుక పేరుతో ప్రతి ఒక్కరినీ సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు.

### బండి రూట్ సపరేట్

వాస్తవానికి రాజకీయ నాయకులు తమ బర్త్ డే వస్తుందనగానే కేకులు కట్ చేయించడం, ఊరూవాడా సంబురాలు చేయడం, మందు పార్టీలు అరెంజ్ చేయడం నిత్యకృత్యంగా జరిగే తంతు. బండి సంజయ్ మాత్రం వీటికి భిన్నంగా గత కొన్నేళ్లుగా తన పుట్టిన రోజును సైతం పేద వర్గాలకు మరింత సేవ చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా పేదలకు వైద్య, విద్యం అందని ద్రాక్షలా మారడంతో ఆయా రంగాల ద్వారా పేదలను ఆదుకునే విధంగా వైవిధ్యమైన సేవా కార్యక్రమాలను చేపడుతుండటం విశేషం.

### ఏరియా ఆసుపత్రులకు రూ.5 కోట్ల విలువైన ఆధునాతన మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందజేత

అట్లాగే ఇటీవల వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ఏరియా ఆసుపత్రుల్లో ఆధునాతన పరికరాల కొరతతో రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఆర్థిక స్తోమత లేకపోవడంతో వివిధ రకాల టెస్ట్ ల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేక తనువు చాలిస్తున్నారని తెలుసుకున్న బండి సంజయ్ దాదాపు రూ.5 కోట్ల రూపాయల సీఎస్సార్ ఫండ్స్ ను సేకరించి ఆయా ఆసుపత్రులకు అవసరమైన ఆధునాతనమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించడం విశేషం.

### వైద్య, విద్యా రంగాలపైనే ఫోకస్...

గతంలోనూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలోని ఆసుపత్రుల్లోనూ రోగులకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో 2 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్ ను బండి సంజయ్ అందించారు. అంతకుముందు 'సంజయ్ సురక్షా' పేరుతో అంబులెన్స్ లను అందించారు. ఇవిగాకుండా మెడిసిన్స్, ఫ్రీజర్స్ సహా ఆసుపత్రులకు అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్ ను సైతం అందించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రోగుల వద్దకు నేరుగా వెళ్లి పరామర్శించడమే కాకుండా అవసరమైన అన్ని రకాల మెడిసిన్స్, ఇంజక్షన్స్, గ్లౌజులు, మెడిసిన్స్ వంటివి అందించి అండగా తానున్నానంటూ భరోసా ఇస్తూ రోగులకు మనోధైర్యం నింపారు.

# రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

- 42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. రైల్ రోకో కేవలం -ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్ధతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు.

# ట్రంప్‌కు నోటెల్ శాంతి బహుమతా

- ఎక్స్ వేదికగా ఎద్దేవా చేసిన అసద్



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్తాన్, ఇజ్రాయిల్ ప్రతిపాదించడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇద్దరూ డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ప్రతిపాదించారని, అయితే మునీర్ భారతదేశంలో ఉగ్రవాదులను పంపించే కీలక వ్యక్తి అయితే, నెతన్యాహు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుండి పారిపోయిన వ్యక్తి, అని అతను పాలస్తీనియన్లపై బహిరంగంగా మారణహోమానికి పాల్పడ్డాడని అసదుద్దీన్ ఆరోపించారు. వీరిద్దరి చర్యలకు యుఎస్ఎ ఆమోదం ఉందని అసదుద్దీన్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా


- కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయడం మా ఒత్తిడే
- మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి హామీ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటు-ంబ పోషణ భారమై సతమతమవుతుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు- వ్యవహరించడం దుర్మార్గం అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మనోవేదనకు గురై ఉపాధి హామీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పారిశుధ్య కార్మికులకు కూడా వేతనాలు రాక గ్రామాల్లో పారిశుద్ధం పడకేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారు..? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ ఎపిఒలు, పారిశుధ్య కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లఫై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు- వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల కోసమే బిఆర్ఎస్ రంకెలు

- మరోసారి కేసీఆర్ అండ్ కో కు కర్రుకాల్చి వాతపెట్టండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మహబూబాబాద్ / హైదరాబాద్ వెలుతురు జూలై 08:**
రాబోయే స్థానిక ఎన్నికలలో లబ్ధిపొందేందుకు బిఆర్ఎస్ నాయకులు రంకెలు వేస్తున్నారని, వారికి మరోసారి తెలంగాణ ప్రజానీకం కర్రుకాల్చి వాతపెట్టాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు సమస్యలపై కేటీఆర్ మొసలి కన్నీరు కార్చి సిఎం రేవంత్‌ను దుర్భాషలాడారని అటువంటి వ్యక్తులకు ఈ సభ సరైన సమాధానమని అన్నారు. మహబూబాబాద్ మండలం సోమాల తండాలో మంగళవారం ప్రజాపాలన ప్రగతిబాట పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయిక్ ఎమ్మెల్యేలు మురళీనాయిక్, కనకయ్య, నాగరాజు, విప్ రామచంద్ర నాయిక్, ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని సుమారు 100 కోట్ల రూపాయిల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గడచిన 18నెలల ఇందిరమ్మ రాజ్య పాలనలో పేదవాడికి కష్టం కలగకుండా పథకాలు అందించామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు, సన్నబియ్యం , ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇలా ఎన్నో పథకాలను ప్రజలకు అందించామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో రైతులకు 17వేల కోట్లు రుణమాఫీ చేస్తే తాము పది నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయిలు రుణమాఫీ చేసామని గుర్తుచేశారు. 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుభరోసా అందించామని వివరించారు. ఈ నియోజకవర్గానికి 4వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. పేదలే లక్ష్యంగా తాము పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు పోట్లగిత్తల్లా రోడ్లపై పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని ఇష్టానురీతిలో మాట్లాడుతున్నారని, ఈ రోజు హైదరాబాద్‌లో కేటీఆర్ రంకెలకు ఈ ప్రగతిపాలన సభే సమాధానమని అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని గాదె కింద పందికొక్కుల్లా తెగతిని బలిసిన ఆ నాయకులకు ఇప్పటికే రెండు సార్లు ప్రజలు బుద్ది చెప్పారని, ఆ రెండు ఎన్నికల్లో గుండు కొట్టారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోకూడా మరోసారి బి ఆర్ ఎస్‌కు అలాగే బుద్దిచెప్పాలని, ఇందిరమ్మ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మీరు చేసే అరాచకాలకు మరిన్ని ప్రతిఫలాలను అనుభవిస్తారని మంత్రి పొంగులేటి బిఆర్ఎస్ నేతలకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వేదికపైనుంచి పొంగులేటి నివాళులు అర్పించారు.

# కెటిఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

- చర్చించాలంటే అసెంబ్లీకి రావాలి
- దమ్ముంటే కెసిఆర్‌ను తీసుకుని రా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కెటిఆర్ డ్రామాలు ఆడడం ఆపేయాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన మంగళవారం అసెంబ్లీ వద్ద విలేకరుతో మాట్లాడారు. కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చి మాట్లాడిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముంటే కేసీఆర్‌ను తీసుకుని రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్ స్థాయికి తగ్గట్లుగా మాట్లాడాలని.. చిల్లర చేష్టలు మానుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ లెటర్ ఇస్తే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చినట్లే ఏక కాలంలో రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. కేటీఆర్‌వి చిల్లర ప్రయత్నాలు అని విమర్శించారు. కేటీఆర్‌ని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చర్చించడానికి అసెంబ్లీ ఉందని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డిది పెద్ద స్థాయి అని ఉద్ఘాటించారు. కేటీఆర్‌కి దమ్ముంటే కేసీఆర్‌ని అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు. తమకి అనుకూలంగా రాస్తే అందరి మీడియా, వ్యతిరేకంగా రాస్తే ఆంధ్రా మీడియానా అని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి తెలంగాణ ఉద్యమానికి ఏం చేసిందో కేసీఆర్‌ని అడిగితే తెలుస్తోందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. తెలంగాణ మీ జాగీరా?. సాగరహారం జరుగుతుంటే ఎక్కడ ఉన్నారు. సాగరహారం జరిగిన రోజుల్లో మీ మొహాలు ఎక్కడున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన వాళ్లం మేము. సారా అమ్ముతారు జై తెలంగాణ అంటారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తారు.. జై తెలంగాణ అంటారు. బీఆర్ఎస్ పేరు పెట్టుకున్నాక తెలంగాణతో మీకు సంబంధం ఏంటి?. నీ చెల్లి కవిత ఫోన్‌ని ట్యాపింగ్ చేసి అణగదొక్కావ్. మీ చెల్లి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?. తెలంగాణ ప్రజలను మోసం చేసిన దొంగలు మీరు. రేవంత్‌రెడ్డితో పోలిక పెట్టుకోవడానికి అర్హతే లేదు మీకు. నమ్మించి మోసం చేయడమే మీ అయ్య సంస్కృతి. ఆంధ్రా తెలంగాణ అంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారు. వాళ్లకి అనుకూలంగా ఉంటే మంచి మీడియానా? లేకపోతే చెడ్డ మీడియానా?. బీఆర్ఎస్ పార్టీని మీ నలుగురు తప్ప.. ఎవరూ సపోర్ట్ చేయడం లేదు. కేసీఆర్‌కి రావడం చేతకాక బచ్చగాడిని పంపుతారా. మాకు సానుభూతి ఉంది కాబట్టే హాస్పిటల్‌కి వెళ్లి కేసీఆర్‌ని పరామర్శిస్తున్నాం. బావ, బామ్మర్దులతో పాటు చెల్లి ఇప్పుడు పోటీలోకి వచ్చింది. అందరూ కలిసినా రేవంత్‌ని ఏం చేయలేకపోయారు. పిచ్చిమాటలు మాట్లాడితే మా తడాఖా చూపిస్తాం. మొన్నటి ఎన్నికల్లో కేటీ-ఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు- వచ్చేవి' అని అద్దంకి దయాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలిచింది. అనంతరం నిర్వహణ లోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ 44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది. మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ- బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉఃఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

- చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రికొండా సురేఖ



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
తాను డమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసీ ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు- వెల్లడించారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు- తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

వెలుతురు
ఎడిటోరియల్
https://epaper.velthuru.com

## సంపాదకీయం..

# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళు తున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేంద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో పరిణమిల్లుతున్న రవాణా శాఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం ప్రజాపాలన ప్రభుత్వం అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు జోడెద్దుల లాగా పనిచేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల అభివృద్ధి ,మహిళా సాధికారత , విద్య ,వైద్యం,వ్యవసాయం, ఇలా ఎన్నో అంశాల్లో తనదైన శైలిలో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా రవాణా శాఖలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఎన్నో సంస్కరణలు చేస్తూ ముందుకు పోతుంది..

### ఓఆర్ఆర్ పరిధిలో ఆటో రిక్షాలకు అనుమతుల సడలింపు

హైదరాబాద్ నగరంలో విపరీతమైన జనాభా వృత్తి నగరికన్నా కారణంగా ప్రజా రవాణా పై డిమాండ్ పెరుగుతుండడం వల్ల పర్యావరణ హితమైన సురక్షితమైన రవాణా విధానాలను ప్రోత్సహించేందుకు వాయు శబ్ద కాలుష్యాలను తగ్గించేందుకు ఓఆర్ఆర్ పరిధిలో ఆటో రిక్షాలకు ఎలక్ట్రిక్ , CNG, LPG అనుమతులు ఇస్తూ జూన్ 6 వ ఏదైనా జీవో నెంబర్ 263 విడుదల చేస్తూ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు 65 వేల కుటుంబాలకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనుంది.ఈ నిర్ణయంపై ఆటోవాలాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు చెప్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షా లకు అనుమతి ఇవ్వగా10 వేల కొత్త LPG ఆటో రిక్షాలకు,10 వేల కొత్త CNG అటో రిక్షాలకు అనుమతి ఇచ్చింది.డీజిల్ ,పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటో లకు రేటిరోఫీట్మెంట్ చేసి వాటి ఇంజన్ ను ఎలక్ట్రిక్, CNG,LPG లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. దీని ద్వారా 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థిక స్థిరత్వం సాధించనున్నారు.

### సారథి మరియు వాహన్

కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ నిర్దేశకత్వంలో NIC ద్వారా అభివృద్ధి చేసినటువంటి డిజిటల్స్ ఏవైనా సారథి మరియు వాహన్ అప్లికేషన్లను ఇతర రాష్ట్రాల మాదిరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డిజిటల్ సేవలను అమలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా పౌరులు పొందే రవాణా శాఖ సేవలో ఏకరూపత రావడమే కాకుండా పౌరులు తమ వాహనానికి సంబంధించిన అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించిన సమాచారాన్ని దేశంలో ఎక్కడి నుండైనా తెలుసుకునే అవకాశం మరియు రవాణా శాఖ సేవలు పొందే అవకాశం ఉంటుంది. సారథి అప్లికేషన్ ను ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీ గౌరవ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. అదేవిధంగా వాహన్ సేవలను ఈ సంవత్సరం ఆగస్టు చివరి నాటికి అందుబాటులోకి తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది.

### పాఠశాలల్లో పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కులు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో పిల్లల కోసం ట్రాఫిక్ అవగాహన ఏర్పాటు చేయడం సురక్షిత తెలంగాణ ఏర్పాటు దిశగా చేపట్టిన కీలక కార్యక్రమాల్లో ఒకటి. విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం వారిని “రోడ్ సేఫ్టీ యోధులుగా” తీర్చిదిద్దడం ఈ పార్కుల ఉద్దేశం. పిల్లల కోసం మొట్టమొదటి ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ను నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈ సంవత్సరం జనవరి 20న గౌరవ తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ గారు ప్రారంభించారు. మరో పార్కును మార్చ్ 23 న కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయడం కోసం ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు రవాణా శాఖ విద్యాశాఖలు కలిసి సంయుక్తంగా ముందుకు వెళు తున్నాయి. ఇటువంటి ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఖాళీ స్థలాలు ఉన్న రవాణా శాఖ కార్యాలయాల్లో, అవకాశం ఉన్న పాఠశాలలో ఏర్పాటు చేయడానికి ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నాం.

### ఎలక్ట్రిక్ వాహన పాలసీ

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ఈవీ పాలసీ. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు చేసి నమోదు కాబోయే వివిధ కేటగిరీల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్ టాక్స్ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 41 గత సంవత్సరం నవంబర్ 16న జారీ చేసింది. ఈ వాహన పాలసీ 2026 డిసెంబర్ 31 వరకు అమల్లో ఉండనుంది. ఈ ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ కింద జులై 1 నాటికి 42,348 వాహనాలకు రూ.311.07 కోర్టు మినహాయించడం జరిగింది.

### వెహికిల్ స్క్రాపింగ్ పాలసీ

తెలంగాణ ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ వెహికల్స్ స్క్రాపేజ్ పాలసీ ప్రకటించింది. పాలసీ కింద ప్రభుత్వానికి సంబంధించినటువంటి 15 సంవత్సరాలు నిండిన అన్ని వాహనాలను తప్పనిసరిగా తుక్కుగా మార్చాల్సిందిగా అదేవిధంగా గడువు తీరిన ప్రైవేటు వాహనాలు తుక్కుగా మార్చడానికి ప్రోత్సహించే విధంగా వివిధ బకాయిలు మాఫీ చేయడమే కాకుండా కొత్త వాహనాలను కొన్నప్పుడు పన్ను రాయితీ కల్పించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు RVSF కేంద్రాలు ఉన్నాయి.

### ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు (ATS)

తెలంగాణ ప్రభుత్వం వాహనాల ఫిట్నెస్ను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమర్థవంతంగా నిర్వహించడానికి తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ నెలకొల్పాలని నిర్ణయించింది. ఈ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ ద్వారా రోడ్డుపై ఉపయోగించడానికి సురక్షితం కాని వాహనాలను తొలగించడమే కాకుండా వాహన ఉద్గారా నిబంధనలు పాటించని వాహనాలను గుర్తించి వాటి మరమ్మత్తులు లేదా రిజిస్ట్రేషన్ రద్దును సూచించడం జరుగుతుంది.

### టిఎస్ నుండి టీజీ గా నామకరణంలో మార్పు

2024 మార్చ్ 15 న రవాణా శాఖ తెలంగాణ వాహనాలకు, వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్ ను TS నుండి ‘TG’ గా మార్చింది. ఈ మార్పు తెలంగాణలో రిజిస్టర్ అయిన వాహనాలకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం కోసం చేయడం జరిగింది. ఇది ఒక్క ప్రత్యేకమైన ప్రాంతీయ గుర్తింపును స్థాపించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త నియమాలని అమలు చేయడం ద్వారా తెలంగాణ యొక్క గుర్తింపును మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అదే సమయంలో రాష్ట్ర ప్రజలలో తెలంగాణ సొంత భావనను పెంచుతుంది ఈ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు TG కోడ్ కింద 13.05 లక్షల వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి

### రవాణా శాఖ డిపార్ట్మెంట్ కు కొత్త లోగో రూపకల్పన

తెలంగాణ రవాణా శాఖకు ప్రత్యేక గుర్తింపు చిహ్నంగా గౌరవ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గారి ఒక విలక్షణమైన లోగోను రూపొందించడం జరిగింది. ఈ లోగోను గత సంవత్సరం డిసెంబర్ 5న గౌరవ ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు. ఈ రవాణా శాఖ లోగో డిపార్ట్మెంట్ కు గర్వకారణంగా మరియు గుర్తింపుగా పనిచేస్తుంది.

### రవాణా శాఖ నోటిపై చేసిన ఉద్యోగాలు

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నిబద్ధతకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పనకు రవాణా శాఖలో పలు కీలక పోస్టులను నోటిఫై చేయడం జరిగింది.
ఆర్టీవో -4 ఇంకా tgpsc ద్వారా ఫలితాలు విడుదల కావాల్సి ఉంది. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ (AMVI) 113 పోస్టులకు....103 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. 54 రవాణా శాఖ కానిస్టేబుల్ భర్తీ చేయడం జరిగింది. 20 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడానికి పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయడం జరిగింది.

### ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ (ADTT)

డ్రైవింగ్ నైపుణ్యాలను పరీక్షించడానికి నిర్దేశించినటువంటి 25 ద్విచక్ర వాహనాల ట్రాక్ లు ,27 ఫోర్ వీలర్ వాహనాల ట్రాక్ లు , 5 హెవీ వాహనాల ట్రాక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం జోడించి డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాకులుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### వాహన లోకేషన్ ట్రాకింగ్ డివైస్‌లు (VLTD)

కేంద్ర నిర్భయ పథకంలో భాగంగా ప్రజారవన వాహనాల్లో వాహనా లోకేషన్ ట్రాకింగ్ డివైస్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా రవాణాలో మహిళల మరియు పిల్లల భద్రతను పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిమాదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కృత నిశ్చయం తో ఉంది. ఈ పథకంలో భాగంగా రవాణా శాఖ నేతృత్వంలో ఒక మానిటరింగ్ సెంటర్ ని ఏర్పాటు చేసి ప్రజా రవాణా వాహనాలను వాటిలో బిగించినటువంటి లోకేషన్ ట్రాకింగ్ డివైస్లు మరియు పానిక్ బటన్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంది.

### వివిధ ఐటి డిజిటల్ & సాంకేతిక చొరవలు మీసేవ యాప్ (టి - యాప్ పోలియో)

ఆర్టిఏ కార్యాలయాలకు వెళ్లకుండా మీసేవ యాప్ (టీ - యాప్ ఫోలియో) ద్వారా 18 ఆర్టీఏ సేవలను ఇంటి దగ్గర నుండే మొబైల్ ఫోన్ ద్వారా పొందవచ్చు. దరఖాస్తుదారుల గుర్తింపు మరియు వాస్తవికతను ధృవీకరించడానికి ఈ మొబైల్ యాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ను ఉపయోగిస్తుంది.

### సెంట్రలైజ్డ్ ప్రింటింగ్ & డిస్పాచ్

వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు మరియు డ్రైవింగ్ లైసెన్సులను వాహనదారులకు భద్రంగా మరియు సమర్థవంతంగా అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్డుల ముద్రణ మరియు డిస్పాచ్ ప్రక్రియను కేంద్రీకృతం చేయాలని నిర్ణయించింది. ఈ కేంద్రీకృత ప్రింటింగ్ మరియు డిస్పాచ్ విధానంలో ఈ క్రింద సూచించిన విధానాల ద్వారా సమర్థవంతంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు వాహనదాలకు అందజేయబడతాయి.

- **సురక్షితమైన కేంద్రీకృత ప్రదేశంలో విక్రేత ఆధారిత ముద్రణ**
- **సర్వీసు పొందిన మూడు రోజుల్లో పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా డెలివరీ**
- **కార్డుల ముద్దుల మరియు డిస్పాస్థితి తెలుసుకోవడానికి సాఫ్ట్వేర్ ఆధారిత ట్రాకింగ్**
- **యదార్థతను తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ తో కూడిన కార్డులు**

### పొల్యూషన్ టెస్టింగ్ నెట్వర్కింగ్

వాహన ఉద్గరాలను పర్యవేక్షించడానికి అన్ని వాహన కాలుష్య టెస్టింగ్ సెంటర్లను క్రిందిర్కుత ఐటీ ఆదారిత వ్యవస్థ అనుసంధానించడం ద్వారా వాటి పనితీరును మెరుగుపరచడం జరుగుతుంది.

### ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్

రవాణా శాఖలో కేసులను గుర్తించడానికి, ఈ చలాన్ లను రూపొందించడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ రాష్ట్ర రహదారులపై వ్యూహాత్మక ప్రదేశాల వద్ద 60 ANPR కెమెరాలను ఏర్పాటు చేయడం ఇందులో ఒక అంశం. అదేవిధంగా వాహన తనిఖీ అధికారులకు చేతిలో ఇమిడిపోయే క్యాబ్లను అందించడం ద్వారా వారి పనితీరును మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోబడుతున్నాయి.



బాలసాని నాగరాజు గౌడ్,



( ఆధ్యాత్మిక చింతన )

## స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత !

**తిరుమల,జూలై8( వెలుతురు):** కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

# చెంగిచర్ల నుండి అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం...



**మేడిపల్లి జూలై 08 వెలుతురు:** విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు.ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో మంగళవారం ఆమె మాట్లాడుతూ అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ఈ నెల 11న సాయంత్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.జూలై 11 శుక్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్,ఉప్పల్ చౌరస్తా,నాగోల్ చౌరస్తా,ఎల్బీనగర్,అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం,అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం అనంతరం అరుణాచల శివ దర్శనం ఉంటుందని ఆమె తెలిపారు.ఈ నెల 13 ఆదివారం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి చేరుకుంటుందని ఆమే పేర్కొన్నారు.ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900,పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆమె తెలిపారు.ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శన సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.ఆన్లైన్ ద్వారా గాని,చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు.35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె తెలిపారు.సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు.వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ 789308843,అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## తాటిచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:** ఘట్కేసర్ పరిధిలోని కొర్రెములలో తాటి చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.గౌడ కులస్తుల జీవనోపాధి అయిన తాటి చెట్లను నరకడం దుర్మార్గమైన చర్య అని,వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని నిరంతరం చస్తూ బతుకుతున్న గౌడ వృత్తికి సంబంధించిన తాటి,ఈత చెట్లను రియల్ ఎస్టేట్ సంస్థలు,లే అవుట్ పేరుతో,అభివృద్ధి పేరుతో,రోడ్ల మరమ్మత్తుల పేరుతో విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని ఇలా చెట్లను నరికిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం,అబ్కారీ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలో ఆ చెట్లను నరికి వేయాల్సిన పరిస్థితి ఏర్పడితే వేరే చోట నాటాలని అన్నారు.తాటి చెట్లను నరికితే క్రిమినల్ కేసులు,మూడు సంవత్సరాల జైలు శిక్ష అన్నారు దానిని అమలు చేయాలని లింగంగౌడ్ కోరారు.

## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

**- ఎంవీ రమణ వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:** ఈ నేల 16న జరిగే బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘము రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం రోజున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వృత్తి సంఘాల కన్వీనర్ ఎంవీ రమణ గారి చేతులమీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు గడిచిన పదేళ్లుగా బడ్జెట్లో మొండి చెయ్యి చూపింది కరోన లాంటి కష్టకాలంలో పస్థులున్న పట్టించుకున్న పాపన పోలేదు గుర్తింపు కార్డులు ఇచ్చి 50 ఏళ్ళు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ అమలు చేయాలని కోరారు. పెడరేషన్ ఏర్పాటు తో బ్యాండ్ కళాకారుల సమస్యలు పరిష్కరించవచ్చని అందుకు ఇప్పుడు అధికారం లో ఉన్నా ప్రభుత్వం ముందుకు వచ్చి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు రోడ్డు ప్రమాదం లో మరణించిన వారికి ఆయా కుటుంబ సభ్యులకు 3ఎకరాల భూమి ఇవ్వాలి ప్రభుత్వం అండగా ఉండాలి అనారోగ్యం బారిన పడిన వారికి ఆర్థిక సహకారాన్ని అందించి హెల్త్ కార్డు లు ఇవ్వాలని కోరారు పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే ఈ సదస్సులో కళాకారులు పేద్ద ఎత్తున హాజరయి జయప్రదం చెయ్యాలని కోరారు
ఈ కార్యక్రమంలో GMPS రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్. బ్యాండ్ కళాకారుల సంఘము. రాష్ట్ర కన్వీనర్ గుమ్మడిరాజు నాగరాజు. హైదరాబాద్ సిటీ నాయకులు సి శ్రీనివాస్. మురళి. మహేష్. కిరణ్. సాయి. హుస్సేన్. శంకర్. అరుణ్. ఉమేష్. జెగ్గు. రామ్ చరణ్. రమేష్. తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కులను కాలరాసే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:** రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పనిగంటలు పెంచుతూ జీవో 282 జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రోజుకు పది గంటలు పని చేయాలని తెచ్చిన ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎనిమిది గంటలు ఉన్న పని దినాలను పది గంటలకు పెంచడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను విడుదల చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వెంటనే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని యధావిధిగా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూల శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు

# డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి జూలై 8 వెలుతురు:** ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి వైయస్ఆర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఆయన పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత, తను భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, జిట్టా సునీల్ యాదవ్, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమగ్ర సాంస్కృతిక విధానం లేకుండా తెలంగాణ అభివృద్ధా..?



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:** సంస్కృతిని నిర్మించేది ముగ్గురు వ్యక్తులు శాస్త్రజ్ఞుడు, కళాకారుడు, శ్రామికుడు కళాకారులు అంటే భావాలను బట్వాడా చేసేవాడనీ "బల ప్రయోగంతో ఎవ్వడూ జయించలేదు భావాలతో మాత్రమే ప్రపంచాన్ని జయించగలరు" ఇది ప్రభుత్వాలు గుర్తెరిగి మసులుకోవాలని తెలంగాణ లో సమగ్ర సాంస్కృతిక విధానం తేవాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు జూలై 8 న ఉదయం 11 గంటలకు షోయబ్ హాల్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆద్వర్యంలో తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశం నకు జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట గడ్డపై విష సంస్కృతి విలయతాండవం చేస్తుంది దీనికి పిల్లల నుండి పెద్దల వరకూ బానిసలవుతున్నారు దీనికి బాధ్యులు ఎవరు? కాషాయం ,కార్పొరేట్ కలిసిపోతున్నారు ఈ సమయంలో పురోగమన భావాలు ఎవ్వరూ ప్రచారం చేయ్యాలి మానవీయ విలువలు బోధించాలి ప్రభుత్వాలు తక్షణమే కళాకారులతో ప్రచార యాత్రలను చేపట్టాలి తెలంగాణ లో జానపద జానపద అకాడమీ, బాలల సాహిత్య అకాడమీ, సంగీత నృత్య అకాడమీ ,లలిత కళల అకాడమీ ,ఫోటోగ్రఫీ చిత్రకళ అకాడమీ తక్షణమే ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారి ప్రత్యేక నిధులు విధులు సమకూర్చాలి అని డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విలువల గురించి భావితరాలకు కళాయాత్రల ద్వారా ప్రజల్లో వివరించాలి. సర్వసత్తాక గణతంత్ర లౌకిక రాజ్యం గురించి సమానత్వం గురించి కులాంతర వివాహాలకు రక్షణ కల్పించి వాటిని ప్రోత్సాహించాలని ప్రజల్లో ప్రచారం చేయాలి ప్రజాస్వామ్యం అంటే ఏమిటో కూడా ప్రజల దగ్గరికి వెళ్లి కళాకారులు కవులు చెప్పి చైతన్యాన్ని ప్రజల్లో వివరించాలి ఎన్నికలు ఓటు విలువ తోటి మనిషికి తోడ్పడాలనే ఒక దృక్పథాన్ని ప్రజల్లో పిల్లల్లో కలిగించేందుకు పెద్ద ఎత్తున తెలంగాణ వ్యాపితంగా "మానవ విలువల యాత్రలను" చేపట్టాలని అన్నారు ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి యుండి అబ్బాస్ మాట్లాడుతూ తెలంగాణ కళాకారుల సంక్షేమం 11 ఏళ్లుగా కళాకారులకు ఏమి అందలేదు గుర్తింపు కార్డు వృద్ధాప్య పింఛన్లు జీవన భృతి బస్సు రైలు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కనీసం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎలాంటి సౌకర్యం గ్రామీణ కళాకారులకు అందలేదు తక్షణమే ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా పది రోజులు తెలంగాణ పల్లె నుంచి పట్నం దాకా జానపద కలల జన జాతర నిర్వహించాలని డిమాండ్ చేశారు తెలంగాణలో గ్రంధాలయాలు అన్నింటిని పునరుద్ధరించి నిధులు విధులు కేటాయించాలి అనే అన్నారు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవాలి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేయాలి షార్ట్ ఫిలిం ఫెస్టివల్స్ నిర్వహించాలి ఊరూరా మినీ థియేటర్లు ఏర్పాటు చేయాలి తెలంగాణలో పిల్లల సినిమాలుని ప్రదర్శించాలి వాటికి సంబంధించిన పిల్లల సినిమాలు విరివిగా వచ్చేటట్టు ప్రయత్నించాలి సామాజిక బాధ్యతగా తెలుగు సినిమాలు ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి పుష్ప, రజాకార్ లాంటి సినిమాలను ప్రోత్సహించడం అంటే విష సంస్కృతిని ప్రోత్సహించడమే అవినీతిని స్మగ్లర్లను ప్రోత్సహించడమే కాబట్టి సుసంస్కృతిని మానవీయ విలువల్ని ప్రోత్సహించే విధంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ పని ప్రణాళిక ఉండాలని అన్నారు తెలంగాణ సాంస్కృతిక వికాసానికి సమగ్ర సాంస్కృతిక విధానమే మార్గదర్శకం కావాలని అలాంటి ప్రణాళికను తెలంగాణలో రూపొందించాలని తక్షణమే ఆ ప్రణాళికను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి జి రాములు అధ్యక్షత వహించారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు సమగ్ర సాంస్కృతిక విధానం కీ నోట్ ప్రతిపాదించారు ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని రమేష్ పిఎన్ మూర్తి చినుకు కల్చరల్ సొసైటీ సాంబరాజు యాదగిరి అరుణోదయ రాకేష్ రజినీ, రాధిక, శ్రీ లక్ష్మీ నృత్య గురువులు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బుచ్చిరెడ్డి సాంబిరెడ్డి, కవి మహేష్ దుర్గే వనపర్తి జిల్లా అయొద్య రామయ్య తదితరులు పాల్గొన్నారు చర్చించిన తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ప్రతిపాదన లు జూలై 18 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేయాలని వెంటనే అమలు చేయాలని జిల్లాలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు

# బోడుప్పల్ దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి నిర్ణయం

- **ల్యాండ్ పూలింగ్ ద్వారా అర్థిక ప్రగతికి మార్గం సుగమం**
- **ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కలెక్టర్ కు ఉత్తర్వులు జారీలి**
- **ఫలించిన వజ్రేష్ యాదవ్ వ్యూహం**



**మేడిపల్లి జూలై 06 వెలుతురు:** ఏండ్ల తరబడి నిరీక్షిస్తున్న బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 60 దళితుల కుటుంబాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయంతో వెలుగులు నిండాయి.బోడుప్పల్ సర్వే నెంబరు 63/2 నుండి 63/25 లోని 336 ఎకరలా భూమి నాడు సాగు చేసుకుని జీవనం సాధించేందుకు నాడు ఇందిరమ్మ భూమి పంపిణీ చేశారు. నేడు కాలం మారింది గ్రామం నగరంగా రూపాంతరం చెందింది.వ్యవసాయం చేసే వీలు లేదు కావునా సదు దళితుల భూమి ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎకరానికి 600 గజాల చొప్పున ఇచ్చేలా సర్కారు చెప్పడంతో అ రైతులు స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారానే మా రైతుల కుటుంబాలు అర్థిక ప్రగతి సాధిస్తాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ విషయంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ మంత్రి,ఎంఎల్ఏ మల్లారెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆయనను కొనియాడారు.మంగళవారం నాడు భూ యజమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కలిసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మరో పదిహేను రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన అదేశాల మేరకు ప్రతిరైతకు భూ యాజమాన్యం హక్కులకు సంబంధించిన పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ జడ్ పి టీ సి,బోడుప్పల్ నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి,బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాపోలు ఉపేందర్,మాజీ కార్పొరేటర్ చీరల నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరాల జంగయ్య,దానగల్ల యాదగిరి,రాపోలు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గోరింటాకు పండగ



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 08 :** నారాయణఖేడ్ పట్నంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మహిళలు మంగళవారం గోరింటాకు పండుగ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయమే గౌరీ మాత, అమ్మవారికి ప్రత్యేక అభిషేకం పుష్పాభిషేకం ,సామూహిక కుంకుమార్చన,లలితా సహస్ర నామవళి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, గోరింటాకు కొమ్మలను తీసుకువచ్చి ఆకులను తెంపి రోలుతో రుబ్బిన మహిళలు ముందుగా గోరింటాకుతో అమ్మవారికి అలంకరించిన అనంతరం మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం శాస్త్రబద్ధమైనదని తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ ఆడ బిడ్డ పై కుట్రలు చేస్తున్న కేటీఆర్

## - కాంగ్రెస్ నాయకురాలు ఇందిర శోభన్



**హైదరాబాద్ వెలుతురు జూలై 08:**

- బిఆర్ఎస్ నేతలకు అధికారం కోల్పోయిన అహంకారం పోలేదు.
- కేటీఆర్ డ్రామరావు అని వంద శాతం ఇవ్వాళ నిరూపించుకున్నాడు.
- ఎక్కడ సమస్య వచ్చిన.. ముందు స్పందించేది సీతక్క.
- ఆడబిడ్డకు అపద వస్తె ముందునేదేది సీతక్క.
- ఇలాంటి వారిని రాజకీయాల్లో ఉండనివ్వరా.?
- దోచుకొని దాచుకొనే వారే రాజకీయాల్లో ఉండాలా..
- ఇలాంటి వారు రాజకీయాల్లో ఉండకుండదా.
- ప్రతి అంశాన్ని సీతక్క కు అంట గట్టే ప్రయత్నం చేస్తున్నారు.
- కొంతమంది అడబద్దలు.. శిఖండిగా వ్యవహరిస్తున్నారు.
- మలోతు కవిత కు సీతక్కను అనే అర్హత ఉందా..?
- మహబూబాబాద్ ఎంపీగా మలోతు కవిత వెలగ బెట్టింది ఏంటి.
- గిరిజన జాతి బిడ్డల గురించి ఎప్పుడైనా కవిత ఆలోచించిందా.
- పోడు రైతుల బట్టలు లేకుండా చెట్టుకు కట్టివేస్తే.. రైతులకు బేడీలు వేసిన.. ఫుడ్ పాయిజన్ జరిగిన.. ఎక్కడ ఉన్నావ్.
- నేరేళ్ల ఘటనలో ఎందుకు మాట్లాడలేదు.
- బిఆర్ఎస్ హయంలో అరాచకాల ఎప్పుడూ గురించి మాట్లాడలేదు.
- కేటీఆర్ మెప్పుకోసం మాట్లాడుతుంది.
- ఓర్చుకోలేక ఆరోపణలు చేస్తూ.. బట్టకాల్చి మీద వేస్తున్నారు.
- అక్కడ జరగకూడని ఘటన జరిగింది.. కానీ సీతక్క మీద వేస్తే.. ఏం వస్తుంది.
- సీతక్క చేసిన తప్పు ఏంటి అని అడుగుతున్నా..
- ఆదివాసీల హక్కుల కోసం పోరాడింది సీతక్క.
- తుల ఉమక్క సామాజిక స్పృహ ఉన్న ఎందుకు ఇలా మాట్లాడుతున్నారు..
- ఇటువంటి స్టేట్మెంట్లు సబబు కాదు.
- దోచుకోవడం.. దాచుకోవడం బిఆర్ఎస్ కి కేరాఫ్ అడ్రస్.
- సీతక్క పై రాజకీయ ఆరోపణలు చేస్తే.. సహించేది లేదు.
- రాజకీయాల్లో సద్విమర్శలు ఉండాలి.
- బిఆర్ఎస్ అంటే చిల్లర రాజకీయాలు అని ప్రజలకు అర్థం అయ్యింది..

## శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తి నీటి విడుదల చేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి శ్రీశైలం డ్యాం గేట్ల ఎత్తి నీటి విడుదల చేశామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిసి మద్దిమడుగు ఏరియాలో కృష్ణ నది పరివాహక ప్రాంతంలో నది పైన ఏపీ తెలంగాణ అంతరాష్ట్ర బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేయడం



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా శ్రీశైలం దేవస్థానం పాలకమండలిలో సభ్యులుగా అచ్చంపేట ప్రాంతానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని ఆయన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మూడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# నారాయణగిరి వాసి వక్కల వెంకటస్వామికి డాక్టరేట్ అవార్డు

**హనుమకొండ వెలుతురు జూలై 08:** హనుమకొండ జిల్లాలోని నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకటస్వామికి విశిష్ట గౌరవంగా డాక్టరేట్ అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలకు పైగా ప్రజల సమస్యలను సమర్థవంతంగా వెలికి తీసే నిబద్ధతతో జర్నలిస్టుగా, సంపాదకునిగా పనిచేస్తూ సామాజిక హితాన్ని లక్ష్యంగా చేసుకొని సేవలందిస్తున్నారు. వెంకటస్వామి అనేక సంవత్సరాలుగా తనకు అందిన సమాచారాన్ని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, అవినీతి, అక్రమాలపై స్పష్టమైన వైఖరితో శబ్దం లేని వేదనకు స్వరం లాంటి పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న పత్రిక, వార్తా వ్యవస్థలు నిస్వార్థంగా ప్రజల తరపున నిలబడి ధైర్యంగా సమస్యలను వెలికి తీయడంలో ముందుండుతున్నాయి. కేవలం జర్నలిజంతోనే కాక, "నా వివేకం" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనాధలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు




తనవంతుగా సేవలందిస్తూ, తన సామర్థ్యాన్ని మానవత్వ సేవకే అంకితం చేశారు. విద్యా సామగ్రి, దుస్తులు, ఆహార సరఫరా సహా ఇతర అవసరాల విషయాల్లో సహకారం అందిస్తూ నిస్వార్థ సేవా మార్గంలో పయనిస్తున్నారు. యువతలో సామాజిక చైతన్యం కలిగించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. వారి మాటలు, ఆచరణలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సేవలను గుర్తించి, అమెరికాలోని డెలివేర్ రాష్ట్రానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు వక్కల వెంకటస్వామికి గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చిన అతిథుల సమక్షంలో వైస్ ఛాన్సలర్ కే.వెంకటేష్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందించారు. వెంకటస్వామి చేసిన సేవలు గ్రామీణ ప్రాంతాలలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఒక పక్షపాత రహిత ప్రజాప్రతినిధిగా, సామాజిక సేవా పథంలో అగ్రగామిగా ఆయన చేసిన కృషికి గౌరవంగా లభించిన ఈ పురస్కారం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభినందించారు.

# నా ఇటంటిపై మూకదాడి దారుణం

- ఇంట్లో ఉండివుంటే చంపేసేవారు
- మా అమ్మను బెదిరించిన దుండగులు
- నానా బీభత్సంసృష్టించి హంగామా
- దాడిలో ఇల్లు మొత్తం విధ్వంసం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్





**నెల్లూరు,జూలై8( వెలుతురు):** నెల్లూరు జిల్లాలో టీడీపీ మూకలు అరాచకం సృష్టించాయి. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఇంటి మొత్తాన్ని విధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో పచ్చ మూకల దాడిపై ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇంట్లో ఉంటే తనను కచ్చితంగా హత్య చేసేవారిని అన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న తన తల్లిని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతరాత్రి నా నివాసం పై జరిగిన దాడి నన్ను హతమార్చడానికే అని అర్థమవుతోంది. నేను ఇంట్లో ఉండి ఉంటే నన్ను ఖచ్చితంగా చంపేసేవారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నా తల్లిని బెదిరించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. వేమిరెడ్డి దంపతులు ఇలాంటి రాజకీయాలకు పాల్పడతారని అనుకోలేదు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చరిత్ర నెల్లూరు వాసులు అందరికీ తెలిసిన విషయమే. నేను చేసిన ప్రతీ వ్యాఖ్యకి కట్టుబడి ఉన్నాను. గతంలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ దాడి విషయంలో పోలీస్ శాఖ న్యాయం చేస్తారన్న నమ్మకం నాకు లేదు. ఇటు-వంటి దాడులపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. డిప్యూటీ సీఎం అయిపోయినంత మాత్రాన కుర్చీలో కూర్చుని పోవటం కాదు అంటూ ఘాటు- విమర్శలు చేశారు. మరోవైపు.. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ..'200 మంది అరాచక వ్యక్తులు ఒక్కసారిగా ఇంట్లో ప్రవేశించారు. కంటికి కనపడిన వస్తువులు అన్నింటినీ ధ్వంసం చేశారు. నీ కుమారుడు ఎక్కడ అంటూ నన్ను బెదిరించారు. నాకు ఆరోగ్యం సరిగా లేదు. నిన్న రాత్రి జరిగిన ఘటనతో భయాందోళనకు గురయ్యాను. ఇలాంటి దాడులు ఏనాడు చూడలేదు. నా కుమారుడు ఇంట్లో ఉండి ఉంటే అతన్ని చంపేసేవారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీ-డీపీ మూకలు సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. 70-80 మంది సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మారణాయుధాలతో నెల్లూరు నగరం సుజాతమ్మ కాలనీలోని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి చొరబడ్డారు. వారిని ఎవరూ గుర్తుపట్టకుండా సీసీ కెమెరాలను ముందుగా ధ్వంసంచేశారు. ఇంటి ముందు నుంచి కొందరు.. వెనుక వైపు కిచెన్ తలుపులను పగులగొట్టి మరికొందరు లోపలికి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడ్డారు. కింద గదితోపాటు-పైభాగంలోని గదిలో వస్తువులన్నింటినీ పగులగొట్టారు. అడ్డుకోబోయిన సిబ్బందిపైనా పచ్చమూకలు దాడిచేశాయి. పోర్టికోలో ఉన్న రెండు కార్లను ధ్వంసం చేశారు. అరగంట పాటు నానా బీభత్సం సృష్టించారు. కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మమ్మ మూకల దాడితో భీతిల్లిపోయి కుప్పకూలిపోయారు. తమతో పెట్టుకుంటే అంతుచూస్తామని, ఎవరిని వదిలిపెట్టబోమని దుండగులు హెచ్చరించారు. అయితే, పోలీసులు వస్తున్నారని తెలుసుకుని దుండగులు బైక్‌లపై పరారయ్యారు. దాడి సమాచారం అందుకున్న నెల్లూరు నగర డీఎస్పీ పి. సింధుప్రియ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి జరిగిన తీరును అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు.. మంత్రి లోకేశ్ నెల్లూరులో ఉండగానే ఈ ఘటన జరగడం చూస్తే.. దీని వెనుక పెద్దస్థాయిలో కుట్ర జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులోని సావిత్రినగర్ లో తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఏఎస్పీకి వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయతో పాటు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 200 మందికి పైగా ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై పెద్ద పెద్ద మారణాయుధాలతో దాడి చేశారు అని ఆరోపించారు. ఆయన్నీ హతమార్చేందుకు ప్రయత్నం చేశారు.. ఇంట్లో ఉన్న ప్రసన్న తల్లి షాక్ కు గురై ఏదైనా అయ్యుంటే ఎవరిది బాధ్యత అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పార్లమెంటు-సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అనుచరుల పైనా హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు.. నేను జైలుకు పోయేదానికి సిద్ధంగా ఉన్నాను.. ప్రభాకర్ రెడ్డిని జాగ్రత్తగా ఉండమని ప్రసన్న చెప్పారు.. మీరు ఏ కేసులు పెట్టిన నేను సిద్ధంగా ఉన్నాను.. క్వార్ట్జ్ పై నేను జైలుకు పోవాల్సి వస్తే మొదట పోయేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే అని అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇక, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న కుమార్ రెడ్డిని అంతం చేయాలని పథకంతోనే వచ్చారు.. ప్రసన్న కుమార్ కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉన్నాయి.. కాబట్టి బతికే ఉన్నారు.. ప్రసన్న ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెర లేపారు అంటూ తీవ్రంగా మండిపడ్డారు.

## మహిళలు లీడర్షిప్ క్వాలిటీస్ పెంచుకోవాలి

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 08 :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజన్ 17 ఆధ్వర్యంలో మంగళవారం నారాయణఖేడ్ లోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శక్తీకరణ (ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రిజినల్ అధ్యక్షులు సంతోష్, నారీ సెల్ డైరెక్టర్ శ్రీమతి శ్వేతల నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి వడ్లమని, నేషనల్ బోర్డు అడ్వైజర్ నారీ సెల్ స్థాపకులు నలిని టీచర్,డైరెక్టర్ సైకాలజిస్ట్ సంధ్యారాంలు మాట్లాడుతూ.. సంస్థ ముఖ్య ఉదేశ్యం మహిళల సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వారికి నాయకత్వ లక్షణాలను నేర్పడం, వారికి ఆత్మవిశ్వాసాన్ని కల్గించడం అన్నారు. ఈ కార్యక్రమంలో, సిడిపిఓ సుజాత, మెప్మా టి.మ్ సి అనిత, సెక్రటరీ భాస్కర్, ట్రెజరర్ చంద్రకాంత్, హేమలత,మధుర చౌహన్, సుశాంత్, జ్యోతిర్లింగం, సారిక, కరుణ, మధుసూదన్ రెడ్డి, తేజమ్మ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు..



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**మునుగోడు,జూలై 8 (వెలుతురు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను డిమాండ్ చేశారు.నేడు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు, కర్షకులు,రైతులు,రైతు కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు,జూలై 8 (వెలుతురు):** మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి బాలయ్య అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న వెదిరె బ్రదర్స్ వెదిరె పూలమ్మ ఫౌండేషన్ తరపున వెదిరె విజేందర్ రెడ్డి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వెదిరె పూలమ్మ ఫౌండేషన్ బాలయ్య కుటుంబానికి అండగా ఉంటుందని తక్షణమే దహన సంస్కారాల నిమిత్తం 10వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామి,దోకూరి వేణుగోపాల్ రెడ్డి, బోయపర్తి లింగయ్య, జీడిమెట్ల మల్లయ్య, నాంపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఆధార్ ప్రత్యేక కౌంటర్..

- టీయూడబ్ల్యూజే ఐజేయు విజ్ఞప్తి.
- హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్.



**కలెక్టరేట్ / భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు జూలై 08:** ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంప్ లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం నాడు డియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆధార్ ఈడీఎం సైదేశ్ కు ఆదేశాలు ఇచ్చారు అదనపు కలెక్టర్. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఈ మెగా క్యాంపు అనంతరం త్వరలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి తేదీలు తెలియజేస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామాన్య ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఈ మెగా ఆధార్ సవరణల కేంద్రంలో ఇబ్బంది పడకుండా జర్నలిస్టులందరి కోసం ఏర్పాటు చేసే తేదీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిష్టాత్మక దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన ఆధార్ సవరణల మెగా క్యాంప్ జూలై 9, 10 వ తేదీలలో జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచంద్రరావు ని కలిసిన బిజెపి నాయకులు



**చౌటుప్పల్ వెలుతురు జూలై 08:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎన్. రామచంద్ర రావు గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసు పెళ్లి ప్రతాప్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బు బుచ్చయ్య బిజెపి సీనియర్ మిరియం బాబు రావు, మహిళా నాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ మండలం స్వేరోస్ అధ్యక్షులుగా బర్పటి కిషోర్ ఎన్నిక



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 8:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండల స్వేరోస్ కమిటీని పునర్నిర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలను జ్ఞానం వైపు నడిపించే దిశగా స్వేరోస్ నెట్వర్క్ ముందంజలో ఉంటుందని సందర్భంగా తెలియజేశారు,సమాజంలో పేదరికాన్ని తరిమికొట్టి, ఆర్థిక వనరులను సృష్టించి పనిచేయడమే స్వేరోస్ ప్రధాన లక్ష్యం గా , ప్రతి ఒక్కరూ స్వేరోస్ నెట్వర్క్ లో చేరాలని విజ్ఞప్తి చేశారు.. అనంతరం అమ్రాబాద్ మండల స్వేరోస్ అధ్యక్షులుగా బర్పటి కిషోర్, ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా జగన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తాడం కిరణ్ కుమార్, అడ్వైజరిగా బరపటి వెంకటేష్ లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా అవకాశం ఇచ్చినందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, స్వేరోస్ నెట్వర్క్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు విజయ్, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్, జూలై8( వెలుతురు):**
జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మన్ అల్తాహ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి



ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించా రు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలుచెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**
అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్దా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



**భద్రాచలం,జూలై8( వెలుతురు):**
భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు- ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# గరివిడి వెటర్నరీ కాలేజీకి శాశ్వత సభ్యత్వం

- మంత్రి అచ్చన్నాయడుకు కేంద్రమంత్రి హామీ

**న్యూఢిల్లీ,జూలై8( వెలుతురు):**
విజయనగరం జిల్లా గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ కాలేజ్‌కి శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాలేజ్‌లో చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కూడా కల్పించాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులను మరో కాలేజ్‌కి తరలించి వెసులుబాటు- కల్పించేందుకు కేంద్రమంత్రి లలన్ సింగ్ అంగీకరించారు. గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో గరివిడి కాలేజ్‌కి అనుమతులని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ కాలేజ్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి లలన్ సింగ్‌తో ఇరువురు నేతలు ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. గరివిడి కాలేజీకి ఉన్న ప్రాధాన్యతను కేంద్రమంత్రికి వివరించారు. 2018లో గరివిడి వెటర్నరీ కాలేజ్‌ని అప్పటి టీ-డీపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ కాలేజ్ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత ఐదేళ్లుగా ఈ కాలేజ్ ఎలాంటి పనులకి నోచుకోకపోవడంతో కేంద్ర అధికారులు తనిఖీలు నిర్వహించలేదు. 2023లో జరిగిన తనిఖీల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా పురోభివృద్ధి లేకపోవడంతో కేందప్రభుత్వం అనుమతులని రద్దు చేసింది. వచ్చే నాలుగైదు నెలల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి లలన్ సింగ్‌కి రామ్మోహన్, అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇరువురు నేతల హామీతో ఈ కాలేజ్‌కి అనుమతుల పునరుద్ధరణ చేస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ స్పష్టం చేశారు.

# గోడ తీస్తే 3.. మూస్తే 8 కి.మీ.. అడ్డుగోడపై 'హైడ్రా' కొరడా, 25 వేల మందికి ఊరట

**వరంగల్, జూలై8( వెలుతురు):**
గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమణల తొలగింపునకు హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది. మెరుగైన రవాణా సౌకర్యాల కోసం వందల నిర్మాణాలను కూల్చివేసింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డుగా గోడలు కట్టిన గేటెడ్ కమ్యూనిటీలపై హైడ్రా చర్యలు మొదలుపెట్టింది. తాజాగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్లంపేట-బాచుపల్లి మధ్య ప్రణీత్ ఆంటిల్యా కాలనీ కట్టిన అడ్డుగోడను హైడ్రా తొలగించింది. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని.. దారిని అడ్డుకోవద్దని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజల ఏళ్లనాటి పోరాటానికి న్యాయం దక్కింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే వందల ఇండ్లు, నిర్మాణాలను నేలమట్టం చేసింది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు హైడ్రా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. నగరంలోని పలు గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేట్ వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డంగా గోడలు నిర్మించడం వల్ల ప్రజలు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు కాలనీల్లో అడ్డగోడలను కూల్చివేసి, దారులు లేని ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తోంది. తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట- బాచుపల్లి మధ్య నెలకొన్ని ఓ దారి వివాదానికి పరిష్కారం చూపింది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు చేరుకోవడానికి ఉన్న సులభమైన మార్గానికి ప్రణీత్ ఆంటిల్యా అనే కాలనీ నివాసులు అడ్డుగా గోడ కట్టడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వాస్తవానికి ORR ఎగ్జిట్ నుంచి ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కట్టిన అడ్డుగోడ కారణంగా సుమారు 25,000 మందికి పైగా ప్రజలు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మల్లంపేట గ్రామ ప్రజలతో పాటు, ప్రణీత్ లీఫ్ కాలనీ, ఆకాష్ వెంచర్, డ్రీం వ్యాలీ కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఏపీఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి శ్రీనివాస్ కాలనీ, హెచ్ ఎండీఏ తో పాటు మరిన్ని కాలనీల వాసులు ఈ అడ్డుగోడ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గోడ తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడల్పుతో కూడిన దారి లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. ం

గతంలో ఈ ప్రాంతం గుండా బండ్ల బాట ఉండేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.ప్రణీత్ ఆంటిల్యా నివాసులు మాత్రం తమ కాలనీ గుండా రాకపోకలు పెరిగితే ఇబ్బందులు పడతామని, తమకు గోస మొదలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై స్పందించిన హైడ్రా... లోతైన పరిశీలన చేసింది. హెచ్ ఎండీఏ అనుమతులు పరిశీలించగా.. ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని స్పష్టమైంది. అనుమతుల్లో 7వ అంశం ప్రకారం.. నివాస ప్రాంతాలకు చుట్టూ ప్రహరీ నిర్మించరాదని, ముఖ్యంగా రహదారులకు అడ్డంగా గోడలు నిర్మించరాదని, పక్కన ఉన్న కాలనీవాసులకు దారి చూపాలని స్పష్టంగా ఉంది.ఈ నిబంధనల ఆధారంగా హైడ్రా ఇటీవల అక్కడి ప్రహరీలను తొలగించింది.

అయితే ప్రణీత్ ఆంటిల్యా కాలనీ వాసుల అభ్యంతరాలతో మరింత లోతుగా అధ్యయనం చేసింది. రెవెన్యూ అధికారులు కూడా ప్రణీత్ ఆంటిల్యా నివాసాల మధ్య నుంచే గతంలో బండ్ల దారి ఉండేదని ధృవీకరించారు. నిజాంపేట మున్సిపల్ అధికారులు కూడా ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదని నిర్ధారించారు. దీంతో హైడ్రా, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇరుపక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని, దారి ఇవ్వాల్సిందేనని స్పష్టంగా నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మల్లంపేట ప్రజల ఏళ్ల నాటి పోరాటానికి న్యాయం దొరికింది.


# ఇదేం భాష...

**వరంగల్, జూలై8( వెలుతురు):**
కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు.కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం తో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓవైసీకి చెందిన కళాశాల జోలికి వెళ్లబోమని ట్వీట్ చేయడంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ అధికారి నిర్ణయం సొంతమా లేక ప్రభుత్వ నిర్ణయమా..? కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలి' అని ఆయన డిమాండ్ చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని అనేక మంది పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేసినప్పుడు గుర్తురాని మానవత్వం, ఇప్పుడు ఓవైసీకి చెందిన కళాశాల విషయంలో ఎందుకు గుర్తుకు వచ్చిందంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ నీతికి నిదర్శనమని బండి సంజయ్ పరోక్షంగా ఆరోపించారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ.. మరొక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ పాలనా తీరును ప్రశ్నిస్తోందని ఆయన అన్నారు.ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పేదల ఇళ్లను కూల్చివేసేటప్పుడు మానవతా దృక్పథం చూపని ప్రభుత్వం, ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వారి విషయంలో మాత్రం ఎందుకు సున్నితంగా వ్యవహరిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఈ రకమైన రాజకీయాలు సమాజంలో అసమానతలకు దారితీస్తాయని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలు ఈ ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన గుణపాఠం చెబుతారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ ఎప్పుడూ ప్రజా సమస్యల పక్షాన నిలబడుతుందని, ఎలాంటి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

## ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, జూలై8( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్' ను 'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్



అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటున్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

## అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు

ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యనే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీ-ఆర్ అబద్ధాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

**అమరావతి, జూలై8( వెలుతురు ):**

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు. మన సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని.. మంచి నడవడిక కూడా ఉండాలని సూచించారు. మహిళలపై అభ్యంతరకర మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు కనీస ఇంగితజ్ఞానం కూడా లేదని మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణమని హెచ్చరించారు. తల్లి, చెల్లిని తరిమేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు, చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదని వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం తమదని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.

## బీఆర్ఎస్ తో టీడీపీ చెట్టా పట్టాల్...?



**హైదరాబాద్, జూలై8( వెలుతురు ):**

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత కీలకంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నాయి. మూడు పార్టీలకూ ఉపఎన్నిక అత్యంత కీలకమే. ఎవరు గెలిస్తే వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఆరు నూరైనా జూబ్లిహిల్స్‌లో గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీకి జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకం. ఇది ఆ పార్టీకి సిట్టింగ్ సీటు. ఇప్పటికే సిట్టింగ్ సీటు కంటోన్మెంట్ ను ఆ పార్టీ కోల్పోయింది. ఇప్పుడు జూబిహిల్స్ కోల్పోతే .. ఇప్పటికే ఆ పార్టీ పరిస్థితి డెడ్ అయిందని అది మరోసారి నిరూపితం అయిందని కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేయడం ప్రారంభిస్తారు. అందుకే జూబ్లిహిల్స్ ఉపఎన్నికను బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్ సీరియస్ గా తీసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మొదట తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న ఆయన.. 2014లో పోటీ చేసే అవకాశాన్ని పొందారు. విజయం సాధించారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మరో రెండు సార్లు గెలిచారు. అయితే ఈ రెండు సార్లు గెలుపులో ఆయనకు టీడీపీ సానుభూతిపరుల సపోర్టు బాగా ఉపయోగపడింది. అయితే మజ్లిస్ పార్టీ మద్దతు కూడా ఉపయోగపడింది. మాగంటి గోపీనాథ్ కోసం.. టీడీపీ సానుభూతిపరులు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఉంటారని. ఈ సారి ఎవరు అభ్యర్థి అయినా బీఆర్ఎస్ కు ఓటు వేయరన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మజ్లిస్ పార్టీ కూడా బీఆర్ఎస్ పార్టీకి దూరం అయింది. ఈ క్రమంలో టీడీపీ మద్దుత కోసం కేసీఆర్ ప్రయత్నించారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో లోకేష్ హాజరయినప్పుడు.. కేటీఆర్ కూడా వెళ్లారని.. అక్కడ అర గంట సేపు చర్చలు జరిపారని అంటున్నారు. మొత్తం రెండు సార్లు సమావేశం జరిగిందని అంటున్నారు. మాగంటి గోపీనాథ్ కుటంబసభ్యులకే టిక్కెట్ ఇస్తామని.. టీడీపీ తరపున సహకరించాలని కోరినట్లుగా చెబుతున్నారు. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ వర్గాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఖండించడం కూడా చేయలేదు. ఈ అంశంపై స్పందిస్తే ఇంకా ఎక్కువ ప్రచారం జరుగుతుందన్న ఉద్దేశంతో సైలెంట్ గా ఉన్నారని అంటున్నారు. అయితే అంతర్గతంగా మాత్రం.. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో టీడీపీ ప్రభావం ఏమి ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. టీడీపీకి ఎంత మద్దతు ఉంటుదో వైసీపీకీ అంతే ఉంటుందని తమ పార్టీకి ఎప్పుడూ వైసీపీ మద్దతుగానే ఉంటుందని గుర్తు చేస్తున్నారు. లోకేష్ ను మద్దతు అడిగే పరిస్థితి రాదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా ఇంకా స్పందించలేదు.

# సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం




సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని



అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళుతున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీ-న్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉచిత బస్సుల ప్రయాణం కేవలం జిల్లాకే పరిమితం అన్నారు. ఆయా జిల్లాల్లో మాత్రమే మహిళలకు తిరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు-ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# నాలుగు పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష



**హైదరాబాద్, జూలై8( వెలుతురు ):**

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.కొనసాగుతున్న సహాయక చర్యలు మైనారిటీలూ ఎక్కువే... జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

# కార్పొరేషన్ లో విలీనం కానున్న మేడ్చల్ జిల్లా

**హైదరాబాద్, జూలై8( వెలుతురు ):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కొత్త రూపు సంతరించుకోనుంది. ఇప్పటికే 24 నియోజకవర్గాలు, 150 డివిజన్లతో విస్తరించి ఉన్న గ్రేటర్ లో తాజాగా గ్రామ పంచాయతీలు లేని జిల్లాగా రూపుదిద్దుకున్న మేడ్చల్ జిల్లాలోని మున్సిపాలిటీలను విలీనం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే ఉన్న 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లతో పాటు, కొత్తగా ఏర్పడిన 3 మున్సిపాలిటీలు కూడా గ్రేటర్‌లో భాగం కావడం వల్ల హైదరాబాద్ సరిహద్దులు మరింత విస్తరించి, మహానగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్ నగరానికి ఆనుకుని వేగంగా విస్తరిస్తున్న మేడ్చల్ జిల్లా రూపు రేఖలు మారిపోనున్నాయి. మరింత వేగంగా ఆ జిల్లా అభివృద్ధి చెందనుంది. మేడ్చల్ జిల్లాను పూర్తిగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విలీనం చేసేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వేగవంతమైన అభివృద్ధి కోసం, ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి తూంకుంట, అలాగే సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల పనులను వేగంగా పూర్తిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మేడ్చల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 4 శాసనసభ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నాయి. వీటికి అదనంగా జిల్లాలో 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే కేవలం 34 పంచాయతీలు మాత్రమే ఉండగా.. వాటిని కూడా కలిపి 3 కొత్త మున్సిపాలిటీలుగా (అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట) మార్చారు. దీంతో మేడ్చల్ జిల్లా ఇకపై గ్రామాలు లేని జిల్లాగా రూపుదిద్దుకుంది. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల రికార్డులను పురపాలక శాఖకు అప్పగించారు.పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేసినవారు, ఎంపీడీవోలను నేరుగా పురపాలక శాఖలో విలీనం చేస్తున్నారు. వారి సర్వీస్ సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిబ్బంది ఎక్కువగా ఉన్న మున్సిపాలిటీల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని మాతృశాఖకు పంపుతున్నారు. పంచాయతీల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన వారికి వార్డుల్లో పనివిధానం, ఇతర కార్యకలాపాలను బట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. సర్వే లెక్కలు, పన్నుల వసూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పనిచేసిన అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఉద్యోగాలు ఇస్తున్నారు. అయితే, 34 పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడంతో ఉపాధి హామీ పథకం ఇకపై ఈ ప్రాంతాలకు వర్తించదు. మేడ్చల్ జిల్లాలో 17 వేల జాబ్ కార్డులుండగా..




క్రియాశీలకంగా పనిచేసే 6 వేల మందికి ఏటా రూ.3 కోట్ల వరకు చెల్లించేవారు. ఉపాధి హామీ లేనందున, మున్సిపల్ అధికారులు హరితవనాల అభివృద్ధి నిధుల కింద మొక్కలు నాటించి కూలీ చెల్లించే ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేశారు. జిల్లా గ్రేటర్‌లో విలీనం కావడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సేవలు మెరుగుపడతాయి. సికింద్రాబాద్-తూంకుంట, సికింద్రాబాద్-కొంపల్లి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయి. ఇది ఉత్తర హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది. గ్రేటర్‌లో విలీనం అయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అర్బన్ డెవలప్‌మెంట్ కింద వచ్చే నిధులు మేడ్చల్ జిల్లాకు సులభంగా అందుబాటులోకి వస్తాయి. అర్బన్ బాడీగా మారిన తర్వాత ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందుతాయి. వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపడతాయి.ఈ విలీనం ప్రతిపాదన చాలా కాలంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు ఎలివేటెడ్ కారిడార్ల పనుల వేగం దృష్ట్యా ఇది ఆచరణ రూపం దాల్చుతోంది. ఈ నిర్ణయం మేడ్చల్ జిల్లా భవిష్యత్ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# ఇప్పుడు టార్గెట్ చైనా...

**న్యూఢిల్లీ, జూలై8( వెలుతురు):**
ఇప్పటికే ఆర్థిక వ్యవస్థలో జర్మనీ దేశాన్ని పక్కన పెట్టాం. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. భవిష్యత్ కాలంలో చైనాను అధిగమించబోతున్నాం. అమెరికాకు దగ్గరగా వెళ్లబోతున్నాం.. ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదు.. రక్షణ పరంగా కూడా అంతే స్థాయిలో వృద్ధిని సాధించబోతున్నాం. ఇదేదో అడ్డగోలుగా చెబుతున్న మాట కాదు. సరదాగా చేస్తున్న వ్యాఖ్య అంతకన్నా కాదు. ఇటీవల పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తర్వాత మన సైనిక సామర్థ్యం.. మన ఆయుధ సామర్థ్యం.. ప్రపంచానికి తెలిసింది. ముఖ్యంగా యుద్ధ విమానాలను వాడటంలో మనం ఉపయోగిస్తున్న సాంకేతికత ప్రపంచానికి సరికొత్తగా కనిపించింది. అయితే దీనిని ఇక్కడితోనే ఆపివేయాలని భారత ప్రభుత్వం అనుకోవడం లేదు. ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను భారతదేశం నిర్మించుకుంటున్నది.ఇప్పటికే డిఆర్డిఓ అత్యంత ఆధునికమైన ఆయుధాలను తయారు చేస్తున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలో వివిధ రకాల 12 హైపర్ సోనిక్ యుద్ధ క్షిపణులు సిద్ధమవుతున్నాయి. ఇవి దాడి చేయడం మాత్రమే కాదు.. శత్రు దేశాల రక్షణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రాజెక్టు విష్ణు లో భాగంగా డిఆర్డిఓ ఈ మిషన్ చేపడుతోంది.. డిఆర్డిఓ చేపడుతున్న మిషన్ లో హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్, హైపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్స్, హైపర్ సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. దాడిలో అత్యంత వేగవంతమైన సామర్థ్యం.. అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానం వీటిలో



ఉపయోగిస్తున్నారు. వీటి ద్వారా శత్రువులను అత్యంత బలంగా ఎదుర్కోవడం.. వెంటనే తుద ముట్టించడం వీటి లక్ష్యమని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా ఏడాది క్రితం డిఆర్డిఓ హైపర్ సోనిక్ మిస్సైల్ పరీక్షను అత్యంత విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రయోగం ద్వారా దేశ స్క్రామ్ జెట్ ఇంజన్ అభివృద్ధిలో ఇది కీలకమైన రాయిగా నిలిచింది.. అంతేకాదు ఈ వ్యవస్థలను అభివృద్ధి చేసి చైనా, రష్యా, అమెరికా స్థాయిలో భారత్ నిలిచింది. లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ కెపాసిటీ ఉన్న మోస్ట్ పవర్ఫుల్ కంట్రీస్ లో మన దేశం ఒకటిగా నిలిచింది. ధ్వని కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించే కెపాసిటీ ఉన్న ఆయుధాలను హైపర్ సోనిక్ అని పిలుస్తుంటారు. ఇలాంటి క్షిపణులను అడ్డుకునే వ్యవస్థ ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశం వద్ద లేదు. అయితే ఇటువంటి అత్యాధునిక హైపర్ సోనిక్ వెపన్స్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. వీటిని ఆర్మీ, నేవి, వాయు సేన కోసం డెవలప్ చేస్తోంది.ఇందులో ఫస్ట్ టైం ఎక్స్టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. స్క్రామ్ జెట్ ఇంజన్ తో మాక్- 8 స్పీడ్ ను రీచ్ అయ్యే విధంగా దీనిని డెవలప్ చేస్తున్నారు. ఇది 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న టార్గెట్ లను చేజ్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు 2030 కల్లా వీటిని మన ఆర్మీలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఆయుధాలు మన ఆర్మీకి ఐదు సంవత్సరాల కాలంలో అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ కూడా మన దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయి. అప్పుడు శత్రు దేశాలు మన మీద దాడి చేయాలంటే ఆలోచిస్తాయి. అంతేకాదు బలమైన దేశాల కంటే మనమే ముందు వరుసలో ఉంటాం. అన్నిటికంటే ముఖ్యంగా రక్షణ వ్యవస్థలో అమెరికాతో సమానంగా ఉంటాం.

## మహిళా ఎమ్మెల్యేపై ఇంత నీచంగా మాటలా?

**- వైకాపా నేత ప్రసన్న తీరుపై మంత్రి సవిత ఆగ్రహం**



**అమరావతి, జూలై8( వెలుతురు):**
భారతదేశ మహిళలను ఇతర దేశాలలో కూడా గౌరవిస్తారు అని కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత సవిత తెలిపారు. కానీ, మహిళా రైతులు అమరావతి నుంచి తిరుపతికి పాదయాత్రగా వెళ్లినప్పుడు ఎలా అసభ్యకరంగా మాట్లాడారో అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తల్లిని, చెల్లిని ఎలా అవమానించారో అందరికీ తెలుసు.. ఎంతో రాజకీయ చరిత్ర కలిగిన ప్రసన్న కుమార్ రెడ్డి కుటుంబానికి చెందిన ప్రశాంతి రెడ్డిని ఇంత అసభ్యకరంగా మాట్లాడం చాలా బాధాకరం అన్నారు. చెల్లెలితో సమానురాలైన ప్రశాంతి రెడ్డిని ఎలా విమర్శించాడని మంత్రి సవిత ప్రశ్నించారు. ఇక, వైసీపీ నాయకులకు మహిళలంటే ఎందుకు అంత ద్వేషం అని మంత్రి సవిత అడిగింది. మహిళల పట్ల వ్యక్తిగతంగా మాట్లాడడం ఏమాత్రం బాగాలేదు.. ప్రశాంతి రెడ్డికి తక్షణమే ప్రసన్న కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం.. మీలా మహిళలను అగౌరపరిచే విధానాన్ని మా అధినేత మాకు నేర్పలేదు అని విమర్శించింది. వైసీపీ నేతలు మహిళలను అగౌరపరచడం దారుణమని మంత్రి సవిత తెలిపింది.

## పెన్షన్ లైన్ లో దొంగతనం

**ఏలూరు జూలై8( వెలుతురు):**
ఏలూరు పట్టణంలో దొంగలు స్వైర విహారం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్షన్ లైన్ లో నివాసం ఉంటున్న మాజీ మంత్రి, ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు వ్యక్తిగత సహాయకుడు సమర్పణరావు ఇంటిలో దొంగతనం చెయ్యడానికి ఒక అగంతకుడు విశ్వప్రయత్నం చేశాడు.తెల్లవారు జామున 4:00 గంటలకు గోడ దూకి ఇంట్లోకి దూరి తలుపులు తియ్యడానికి విశ్వప్రయత్నం చేశాడు అనంతరం 2 వ ఫ్లోర్ కు చేరి అక్కడ డోర్ తీయడానికి ప్రయత్నించి విఫలమై అందుబాటులో ఉన్న విలువైన బూట్లు దొంగిలించాడు.ఈ సంఘటనతో కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు.స్థానికంగా యువకులు గంజాయి మత్తులో ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఈ పని చేసిందికూడా స్థానికుడే అని పలువురు తెలియజేశారు.

## గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి..


**- తన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి**



**కరీంనగర్, జూలై8( వెలుతురు):**
లేకలేక మంత్రి పదవి వచ్చింది. కానీ మంత్రి పదవి స్వీకరించిన కొన్ని రోజులకే నాకు ఇలాంటి శాఖలు కేటాయిస్తే ఏం చేసుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వాకిటి శ్రీహరి. గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలో అర్థం కావడం లేదని.. నాశనం అయిన శాఖలను కేటాయించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన శాఖలపై కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా నాశనం అయిన శాఖలను తనకు అప్పగించారని అన్నారు. యువజన సర్వీసులు, పశుసంవర్థక శాఖలు ఇస్తే నేనేం చేసుకోవాలి. గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి అంటూ మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన మొత్తం శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. వాకిటి శ్రీహరి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించినా అదృష్టం వరించింది. తెలంగాణ కేబినెట్ మంత్రి అయ్యారు. సామాజిక సమీకరణం కలిసి రావడంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తొలి ప్రయత్నంలోనే మంత్రి పదవితో జాక్ పాట్ కొట్టారు. మేజర్ పంచాయత్ మక్తల్ సర్పంచ్ గా విజయం సాధించిన వాకిటి శ్రీహరి అంచెలంచెలుగా ఎదిగి గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యే అయ్యారు. ముదిరాజ్ లకు కేబినెట్ లో బెర్త్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం ఫిక్స్ కావడంతో రాష్ట్ర మంత్రి అయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా చేసిన వాకిటి శ్రీహరి ZPTC మక్తల్ గా తెలంగాణలో రెండో అత్యధిక మెజార్టీ తెచ్చుకున్నారు. తరువాత మహబూబ్ నగర్ జిల్లా జిల్లా పరిషత్ లో కాంగ్రెస్ పార్టీ ZP ఫ్లోర్ లీడర్ గా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేట్ ఎన్నికలలో ఇంఛార్జ్ గా చేశారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొంది, తొలి ప్రయత్నంలోనే మంత్రి అయ్యారు. కానీ తనకు కేటాయించిన శాఖలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది.

## వైఎస్సార్ కు నివాళులర్పించిన వైఎస్ షర్మిలా

**కడప జూలై8( వెలుతురు):**




మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 76 వ జయంతి సందర్భంగా ఇడుపుల పాయ ఘాట్ వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. షర్మిలా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మెమోరియల్ హైదరాబాద్ లో సైతం ఉండాలి. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశా. రేవంత్ రెడ్డి, వైఎస్సార్ మెమోరియల్ ఏర్పాటుపై చొరవ చూపాలని కోరుతున్ననని అన్నారు.వైఎస్సార్ ఉమ్మడి . రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రెండు సార్లు పని చేశారు. రాష్ట్రంలో నే కాదు దేశంలోనే అధికారంలో కాంగ్రెస్ అధికారంలో రావడంలో వైఎస్సార్ కీలకం. పరిపాలన, పథకాలతో కోట్ల మందిని తాకారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్, జలయజ్ఞం లాంటి పథకాలు అయన మార్క్. వైఎస్సార్ చనిపోతే ఆయన వెనకాలే 700 మంది ప్రాణాలు వదిలారు. వైఎస్సార్ జయంతులకు,వర్ధంతులకు నివాళులు అర్పించేందుకు మెమోరియల్ ఉండాలి. రేవంత్ అన్న సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్ననని అన్నారు.

# ఏపీ సర్కార్ లో పనిచేయలేమంటున్న ఐఏఎస్, ఐపీఎస్‌లు

### కేంద్రానికి వరస ఫిర్యాదులు

**విజయవాడ జూలై8( వెలుతురు):**
ఏపీ ప్రభుత్వం తీరుపై కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆగ్రహంగా ఉన్నారా? కక్ష సాధింపునకు దిగుతోందని ఆందోళనతో ఉన్నారా? ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా? మరి కొందరు నేరుగా కేంద్రానికి ఫిర్యాదు చేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అందుకు బలం చేకూరుస్తున్నాయి. రెండు రోజుల కిందట ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీనామాకు సిద్ధపడిన సంగతి తెలిసిందే. వాలంటరీ రాజీనామాతో పెద్ద ప్రకంపనలు సృష్టించారు. అయితే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వ బాధిత ఐఏఎస్, ఐపీఎస్ లు కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వ తీరు బాగాలేదని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారట.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. వైసిపి హయాంలో అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్న అధికారులపై ఫోకస్ పెట్టింది కూటమి. అప్పటి వైసిపి ప్రభుత్వ పెద్దలతో అంటగాకి తమను ఇబ్బంది పెట్టిన వారిని పోస్టులు ఇవ్వకుండా చేసింది. కొందరిపై కేసులు




కూడా నమోదయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో చాలామంది ఇతర రాష్ట్రాల్లో పోస్టింగ్ కోసం ప్రయత్నాలు చేశారు. మరికొందరైతే స్వచ్ఛంద పదవీ విరమణకు ప్రయత్నించారు. అందుకు అంగీకారం తెలపక పోగా కొంతమంది పై కేసులు కూడా నమోదయ్యాయి. నీతో బాధిత అధికారులంతా కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే చాలామంది అధికారులను పక్కన పెట్టింది. వారికి పోస్టింగులు ఇవ్వలేదు. రాష్ట్రంలోనే సీనియర్ అధికారిగా గుర్తింపు సాధించిన శ్రీలక్ష్మి కి పోస్టింగ్ ఇవ్వలేదు. చీఫ్ సెక్రటరీ అర్హత జాబితాలో ఆమె తొలి స్థానంలో ఉన్నారు. జగన్ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేశారు సీనియర్ ఐఏఎస్ అధికారి ముత్యాలరాజు. ఆయనకు సైతం పోస్టింగ్ ఇవ్వలేదు. మురలీధర్ రెడ్డి, మాధవి లత, నీలకంఠ రెడ్డికి ఇప్పటివరకు పోస్టింగ్ ఇవ్వలేదు. ఐపీఎస్ లపై సైతం అదే ధోరణి కొనసాగింది. రఘురామిరెడ్డి, విశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి పై కక్ష సాధింపు చర్యలకు దిగిందన్న విమర్శలు ఉన్నాయి. పీఎస్ఆర్ ఆంజనేయులు, సంజయ్, పీవీ సునీల్, క్రాంతి రానా, విశాల్ గున్నీలపై సైతం సక్సెస్ సాధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఐపీఎస్ అధికారి వాలంటరీ రిటైర్మెంట్ వైపు మొగ్గు చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ తరుణంలో ప్రభుత్వ బాధ్యత అధికారులంతా కేంద్రానికి ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. మరి కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.

### రియల్ కుంభకోణం..
### స్టార్ హీరో మహేష్ బాబుకు మరో నోటీసులు

**హైదరాబాద్ జూలై8( వెలుతురు):**
సినీ సెలబ్రిటీలు ప్రముఖ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లు గా వ్యవహరించి చిక్కుల్లో పడుతున్నారు. ముఖ్యంగా సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి మాట్లాడుకోవాలి. రీసెంట్ గానే ఆయన శ్రీ సాయి సూర్య డెవలపర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం, కానీ ఆ సంస్థ మనీ లాండరింగ్ కేసులో చిక్కుకోవడంతో ఈడీ అధికారులు మహేష్ బాబు ని విచారణకు హాజరు కావాలని ఆదేశించడం వంటివి జరగడం మనమంతా చూసాము. అయితే మహేష్ బాబు విచారణకు హాజరు అయ్యాడో లేదో, అసలు ఈ వ్యవహారం ఎక్కడి దాకా వెళ్ళింది అనేది ఎవరికీ తెలియదు. ఈ అంశాన్ని అందరూ మర్చిపోయారు కూడా. కానీ ఇంతలోపే మరో రియల్ ఎస్టేట్ కుంభకోణం లో మహేష్ బాబు చిక్కుకున్నాడు. అయితే సాయి సూర్య డెవలపర్స్ సంస్థ మహేష్ బాబు యాడ్స్ ని ప్రచారం చేయడం వల్ల రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక మహిళ ఒక లే అవుట్ లో ఫ్లాట్స్ ని కొనుగోలు చేసిందటఒక్కో ఫ్లాట్ కి 34 లక్షల రూపాయలకు పైగా డబ్బులు తీసుకున్నారని,



తీరా చూస్తే కొన్న ఫ్లాట్స్ మా పేరు మీద రిజిస్టర్ చేయడానికి అనుమతించలేదని ఆమె ఆరోపించింది. దీంతో కట్టిన డబ్బులను వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేయడంతో సాయిసూర్య డెవలపర్స్ సంస్థ ఎండీ సతీష్ చంద్రగుప్తా ఆమెకి కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించారట. మిగిలిన డబ్బుల కోసం అడిగితే అసలు అందుబాటులోకి రాలేదని ఆమె తన ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో ఆమె రంగారెడ్డి కన్స్యూమర్ ఫోరమ్ లో ఫిర్యాదు చేసింది. ఆమె పిటీషన్ ని క్షుణ్ణంగా పరిశీలించిన ఫోరమ్ అధికారులు సతీష్ గుప్త తో పాటు, ఆ యాడ్ ని ప్రమోట్ చేసిన మహేష్ బాబు కి నోటీసులు జారీ చేశారు. జులై 8న మీ న్యాయవాదులతో పాటు ఫోరమ్ ఎదుట హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.మరి మహేష్ బాబు ఈసారైనా విచారణకు హాజరు అవుతాడా?,లేక కేవలం తన న్యాయవాదులను పంపి సరిపెడుతాడా అనేది తెలియాల్సి ఉంది. ఈ అంశంపై సోషల్ మీడియా లో నెటిజెన్స్ మహేష్ బాబు పై తీవ్రమైన ట్రోల్స్ వేస్తున్నారు. ఇంకా ఇలాంటివి ఎన్ని చేసావు బాబు అంటూ ఆయన్ని ట్యాగ్ చేసి ప్రశ్నిస్తున్నారు. మరి దీనిపై మహేష్ బాబు కానీ, ఆయన టీం కానీ రెస్పాన్స్ ఇస్తుందో లేదో చూడాలి. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి తో ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా రెండు ప్రధానమైన షెడ్యూల్స్ ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం అప్పుడే పాతిక శాతం షూటింగ్ ని పూర్తి చేసుకుందట. ఆగష్టు 9 న మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక గ్లింప్స్ వీడియో ని విడుదల చేయబోతున్నారట మేకర్స్.

# తెరపైకి కన్నెపల్లి పంపుహౌస్ వివాదం

**కరీంనగర్, జూలై8( వెలుతురు):**
అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల మధ్య ఇటీవలి కాలంలో అనేక అంశాలపై మాటల యుద్ధం సాగుతోంది. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రెండు పార్టీల వాగ్వాదం జరుగుతుండగానే, తాజాగా కన్నెపల్లి పంపుహౌస్ వివాదం రెండు పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుండగా, పంపుహౌస్ ఎప్పుడు ప్రారంభించాలో తమకు తెలుసని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడి చేస్తోంది. ఈ కన్నెపల్లి పంపు విషయంలో ప్రస్తుత, మాజీ నీటిపారుదల శాఖ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావుల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది.కాళేశ్వరంలోని కీలకమైన కన్నెపల్లి పంపుహౌస్‌లోని మోటార్లు 2022 గోదావరి వరదల్లో మునిగి పాడయ్యాయి. రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో తీవ్ర నష్టం జరిగింది. వీటిని మరమ్మతు చేసి పునరుద్ధరించడానికి వందల కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇదిలా ఉండగా, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పి.సి. ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేసి విచారణ జరుపుతోంది. ఈ విచారణకు కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన ఇంజనీర్లు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే కాళేశ్వరం ప్రాజెక్టు విషయాల్లో ముందుకు సాగాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించుకుంది. ప్రస్తుతం కన్నెపల్లి పంపుహౌస్ మోటార్ల మరమ్మతు పనులు సాగుతున్నట్లు సమాచారం.గోదావరి నదిలో ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నా కేవలం రాజకీయ కక్షతో కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. “గోదావరిలో నీళ్లున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు తెరిచి ఉన్నా, కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా రోజుకు 2 టీఎంసీల (వేల మిలియన్ క్యూబిక్ అడుగులు) నీటిని ఎత్తిపోయవచ్చు. రైతులు సాగునీరు లేక అల్లాడుతున్నారు. వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు న్యాయం చేయాలి,” అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి వాడుకుంటోందని హరీశ్ రావు విమర్శిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు అవసరమని, ఇప్పుడు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని హరీశ్ రావు వాదన.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లలో లోపాలు, కన్నెపల్లి పంపుహౌస్ నీట మునగడం వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అవినీతికి నిదర్శనమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎదురుదాడికి దిగుతున్నారు. “కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, వారి దోపిడీ కోసం కట్టింది. మామూలు పగుళ్లు కావు, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లే కుంగిపోయాయి. అలాంటి ప్రమాదకరమైన నిర్మాణాలను మేము ఎలా నమ్మగలం? వాటిని సరిదిద్దకుండా, ప్రాజెక్టు భద్రతను నిర్ధారించుకోకుండా నీటిని ఎత్తిపోవడం అంటే రైతుల ప్రాణాలతో, ఆస్తులతో చెలగాటమాడటమే అవుతుంది,” అని మంత్రి ఉత్తమ్ ఘాటుగా స్పందించారు. “కాళేశ్వరం కమిషన్ నివేదిక వచ్చేవరకు, నిపుణుల కమిటీ అనుమతి లేకుండా పంపుహౌస్‌లను పూర్తిగా ఆన్ చేయలేము. ఇది రాజకీయ నిర్ణయం కాదు, ప్రజల భద్రతకు సంబంధించినది,” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి కుండబద్దలు కొట్టి చెప్పారుఇలా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం సాగుతుంటే, వర్షాలు ఆశించిన రీతిలో రాకపోవడం, కన్నెపల్లి పంపుహౌస్ నుండి నీటి విడుదల కాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు పార్టీలు రాజకీయాలకతీతంగా సాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సైతం తమ సమస్యను దృష్టిలో పెట్టుకుని స్పందించాలని కోరుతున్నారు.అయితే, రెండు మూడు రోజులుగా కన్నెపల్లి పంపుహౌస్ చుట్టూ రాజకీయాలు సాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మాటల యుద్ధం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తున్నాయి. రైతులకు నీరు ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేస్తుంటే, నిపుణులు చెప్పకుండా నీరు ఇస్తే రైతుల ఆస్తులకే నష్టం జరుగుతుందని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు.

# రిజర్వాయర్లకు చేరని వాననీరు

## చేపపిల్లల పంపిణీ పథకంపై ఆశ మత్స్యకారుల ఎదురుచూపు

**ఆదిలాబాద్,జూలై8( వెలుతురు):**
ఈ యేడు జిల్లాలో సాధారణ వర్షపాతమే కనిపిస్తుంది. వానాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయిన అంతంత మాత్రంగానే వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి స్వల్పంగానే వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో చేప పిల్లలను వదలడం సాధ్యపడదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు కనిపించడం లేదు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవక పోవడంతో ఆశించిన స్థాయిలో వరదనీరు రావడం లేదు. భారీ వర్షాలు కురుస్తే కానీ ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఈ ఏడు ఇప్పటి వరకు మోస్తారు స్థాయిలోనే వర్షాలు కురుస్తున్న భారీ వర్షాల జాడ కనిపించడం లేదు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఏటా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసినా పెద్దగా ఫలితం కానరాలేదు. ఈ ఏడాది కూడా చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేస్తారా లేదా అన్న అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 68 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో మత్స్యశాఖ పరిధిలో 62 చెరువులు, గ్రామ పంచాయతీ పరిధిలో 220, మరో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. చెరువులు, కుంటల్లో 35-40మి.మీ. సైజు రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో 80-100 మి.మీ. సైజు చేప పిల్లలను వదలనున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు



రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసారు. మొత్తం 68 సొసైటీల పరిధిలో 4230 మంది మత్స్యకార్మికులు ఉన్నారు. పెంచిన చేపలను మార్కెట్‌కు తరలించి విక్రయించేం దుకు కార్మికులకు వాహనాలు, వలలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించింది. అయితే ఈ వ్యవహారంలో అంతా అవినీతి చోటుచేసుకుందన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఈ ఏడాది కూడా చేప పిల్లలను వదిలేందుకు అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటనా చేయయలేదని అంటున్నారు. వర్షాలు సంమృద్ధిగా కురిస్తే మరిన్ని చెరువులు, కుంటలలో చేప పిల్లలను పెంచాలని మత్స్యకారులు భావిస్తున్నారు. స్థానికంగా మంచి డిమాండ్ ఉన్న కట్ల, రోకు, బొచ్చ, బంగారుతీగ లాంటి చేప పిల్లలను సరఫరా చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో చేపల మార్కెట్‌ను నిర్మించేందుకు స్థలాలను గుర్తించి ఇస్తామని గత సర్కార్ ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. జిల్లాలో అందుబాటులో ఉన్న రిజర్వాయర్, ప్రాజెక్టులలో రొయ్యల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టిని సారిస్తే ఉపాధి పురుగుతుందని అంటున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు, చిక్‌మాన్ ప్రాజెక్టులలో చేప పిల్లల పెంపకంతో పాటుయ్యల పెంపకంపై దృష్టి సారించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో ఏడాదంతా సరిపడా నీటి నిల్వలు ఉండే అవకాశం ఉండడంతో రోయ్యల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే మార్కెట్‌లో రొయ్యలకు మంచి డిమాండ్ కూడా ఉండడమే వీటి పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. రొయ్యల పెంపకంతో మత్స్య కార్మికులకు 3 కాలాల పాటు ఉపాధి దొరకడంతో పాటు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కానీ చేపలు పెంచే రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో రొయ్యలను పెంచితే సరైన దిగుబడులు రావని మత్స్యకార్మికులు పేర్కొంటున్నారు.

# హైవేలపై నిత్యకృత్యంగా ప్రమాదాలు

**- అతి వేగమే కారణమంటున్న అధికారులు**




**విజయవాడ,జూలై8( వెలుతురు):**
ఈ మధ్యరోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగు వరసల రోడ్లపైనా ప్రమాదాలు తప్పడం లేదు. అతివేగంతో పాటు, మలుపులు, సరైన సూచికలు లేకపోవడం, రోడ్ల మరమ్మత్తుల చేపట్టక పోవడంకూడా కారణంగా చెప్పుకోవాలి. ఎపిలోని పలు రోడ్లు మృత్యు మార్గాలుగా మారుతున్నాయి. తిరుపతి. ప్రకాశం, విజయనగరం, నెల్లూరు ఇలా ప్రతిచోటా ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. వీటితో పాటు కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. తరచూ హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినపుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదు. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

# సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ

**- సాంకేతిక విప్లవంలో ఇదో గేమ్ ఛేంజర్**

**- బిజినెస్ పార్కులో లోకేశ్ రోడ్ షో**



**బెంగుళూరు,జూలై8( వెలుతురు):**
మరో ఆరు నెలల్లో సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ కేపబిలిటీ-సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో పేరెన్నికగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేశ్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అన్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరు నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసేలా కుట్రలు

**- పెట్టుబడులను అడ్డుకునేందుకు కుయుక్తులు**

**- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల**



**అమరావతి,జూలై8( వెలుతురు):**
వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపు తున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామని మంత్రి పయ్యావుల అన్నారు.

# 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం

**- ఆ దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహం**

**- వైద్యరంగం బోలపేతం దిశగా చర్యలు**

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**




**అమరావతి,జూలై8( వెలుతురు):**
2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఏడాది పాలనలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని మంగళవారం నాడిక్కడ అన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతానికి, శిశు మరణాలను 24 శాతం నుండి 2 శాతం కు తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారిని 34 శాతంనుంచి 4 శాతానికి తగ్గించే లక్ష్యాలను రూపొందించామన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పునకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం లేకపోవడం, క్రమ శిక్షణా రాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వలన వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

## బుందేల్‌ఖండ్ తరహాలో

# ఏపీకి కేంద్రం అదనపు సాయం

**- ఎపిలో మామిడి రైతులను ఆదుకోవాలి**

**- చిల్లీ, జీడిపప్పు, మామిడి బోర్డులు ఏర్పాటు చేయాలి**

**- కేంద్రవ్యవసాయ శాఖమంత్రి చౌహాన్‌తో అచ్చన్నా భేటీ**



**న్యూఢిల్లీ,జూలై8( వెలుతురు):**
బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలని కేంద్రాన్ని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తోతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు నష్టం వాటిల్లు తోందన్నారు. కిలో ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల లోటు- చెల్లింపు పథకం కింద మద్ధతు ధరగా రూ.12 నిర్ణయించినట్టు-కేంద్ర మంత్రికి వివరించారు. 6.5లక్షల మెట్రిక్ టన్నుల తొతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు- ఖర్చు చేస్తుందని, కేంద్ర భాగస్వామ్యం కోరారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. మంత్రి అచ్చెన్నా యుడు వినతులపై సానుకూలంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగా సమగ్రా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. మామిడి ధర రూ.8లకి పడిపోవడంతో రైతులకి వచ్చిన నష్టనివారణకు మద్దతు ధర అనివార్య మైందని చెప్పారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. బుందేల్ఖండ్ తరహాలో ఏపీకి కేందప్రభుత్వం అదనపు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

# పరామర్శల పేరిట జగన్ అరాచకం

**- ఏడాది కాలంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి**

**- తుని పర్యటనలో మంత్రి కొలుసు పార్థసారథి**



**కాకినాడ,జూలై8( వెలుతురు):**
పరామర్శల పేరిట వైఎస్ జగన్ అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇంటింటికీ తెదేపా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే అంశంపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యుత్తు, కాలువలు, ఉచిత గ్యాస్‌కి సంబంధించి పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చేసిన తప్పులు, పాపాలు, దోపిడీలు మనసులో ఉన్నాయి కాబట్టే రెడ్ బుక్ పేరు చెబితే వైకాపా నాయకులు భయపడుతున్నారన్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టు-బడులు వస్తుంటే వైసీపీ తట్టుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని అన్నారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

## cinema

## హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ




పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దీని రన్-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

## బాలీవుండ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.





## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా

### విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం

పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్

### డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా

ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.





## రాజమౌళి..మహేశ్ బాబు కాంబో

### సినిమాపై కనిపించని ప్రచారం

రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృద్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్-ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో -ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు. పూజా కార్యక్రమాలు జరుపుకున్నా, షూటింగ్ మొదలైనా కూడా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పిన రాజమౌళినే చెప్పాలి అన్నట్టు-గా.. ఫుల్ స్ట్రిక్ట్‌గా ఉంటున్నాడు మహేష్. కానీ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమరన్ ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి.. ఏదో ఓ రకంగా ఇండైరెక్ట్‌గా పోస్ట్‌లు పెడుతునే ఉన్నారు, మాట్లాడుతునే ఉన్నారు. దానికి తోడు లీకేజీలు వదలడం లేదు. ఇప్పటి వరకు రాజమౌళి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పింది ఏమైనా ఉందా అంటే? ఆ మధ్య సింహాన్ని బోనులో బంధించానని, మహేష్ బాబు పాస్‌పోర్ట్ లాక్కున్నాను అంటూ పోస్ట్‌లు చేశాడు.

## గుమ్మడి నటనకు ఎవరైనా ఫిదా కావాల్సిందే

### నేడు జయంతి సందర్భంగా సంస్మరణ



చిన్న వయసులోనే బరువైన పాత్రలు పోషించారు. పాజిటివ్, నెగిటివ్ క్యారెక్టర్ ఏదైనా అందులో జీవించాల్సిందే. లీడ్ రోల్ అయినా అతిథి పాత్రైనా.. ఆ సినిమాపై తనదైన ముద్ర వేయాల్సిందే. అతను ఎవరో కాదు గుమ్మడి వెంకటేశ్వర్ రావు. ఏ పాత్ర అయినా అలవోకగా చేసే గుమ్మడి నటన అందరికీ గుర్తుండిపోయింది. ఇవాళ గుమ్మడి జయంతి సందర్భంగా ఆయనను ఓసారి గుర్తు చేసుకుందాం. గుమ్మడి వెంకటేశ్వరరావు 1927 జూలై 9న గుంటూరు జిల్లా తెనాలి తాలూకా రావికంపాడు గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. గుమ్మడి వెంకటేశ్వరరావుకు బాల్యం నుంచీ ఏదో ఒక వైవిధ్యం ప్రదర్శించాలనే తపన ఉండేది. యన్టీఆర్ తమ ఎన్.ఏ.టి. సంస్థ నిర్మించిన చిత్రాలలో మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారు. అలా రామారావు సొంత చిత్రాలు పిచ్చి పుల్లయ్య, తోడుదొంగలు, జయసింహ లో గుమ్మడి కీలక పాత్రలు పోషించారు. ఆ తరువాత గుమ్మడి మరి వెనుదిరిగి చూసుకోలేదు. 'తోడుదొంగలు'లో గుమ్మడి వయసు మీరిన పాత్ర ధరించడం చూసిన పి.పుల్లయ్య తన 'అర్ధాంగి' చిత్రంలో ఏయన్నార్, జగ్గయ్యకు తండ్రిగా నటించే పాత్రను ఇచ్చారు. తన కన్నా వయసులో పెద్దవారయిన నటులకు తండ్రిగా నటించడంతో అప్పటి నుంచీ గుమ్మడికి అధికంగా తండ్రి పాత్రలే పలకరించసాగాయి. ఒకే రకం పాత్రలు ధరించినా, వాటిలో తనదైన బాణీ ప్రదర్శించడానికి గుమ్మడి ప్రయత్నించేవారు. అనేక విలక్షణమైన పాత్రల్లో సలక్షణంగా నటించిన గుమ్మడికి 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రం ఎనలేని పేరు సంపాదించి పెట్టింది. ఈ చిత్రం ద్వారా ఆయనకు రాష్ట్రపతి బహుమతి కూడా లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. రాష్ట్రప్రభుత్వం 'రఘుపతి వెంకయ్య అవార్డు'తో గౌరవించింది. సాత్వికాభినయంలో తనకు తానే సాటి అనిపించుకున్న గుమ్మడి పేరు తలచుకోగానే ఆయన ధరించిన అనేక వైవిధ్యమైన పాత్రలు మన కళ్ళ ముందు కదలాడుతూ ఉంటాయి. గుమ్మడి తన చివరి రోజుల్లో చిత్రసీమలో తన అనుభవాలను తీపి జ్ఞాపకాలు- చేదు గుర్తులు' పేరుతో రాసుకున్నారు. 2010 జనవరి 26న గుమ్మడి తుదిశ్వాస విడిచారు. తెలుగు చిత్రసీమ చూసిన మహానటుల్లో గుమ్మడి పేరు శాశ్వతంగా నిలచిపోతుంది. నవతరం ప్రేక్షకులు సైతం గుమ్మడి మెథడ్ యాక్టింగ్ చూసి ముగ్ధులవుతున్నారు..

వెలుతురు
రాష్ట్రీయం । జాతీయం
https://epaper.velthuru.com
బుధవారం 9 జూలై 2025

# సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు




**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**

నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ- సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా

**- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు**

**- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు**

**- హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం**



**సిమ్లా,జూలై8( వెలుతురు):**

హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

# తమిళనాట ఘోర ప్రమాదం

**- గేటు వద్ద స్కూబ్సును ఢీకొన్నరైలు**

**- ఇద్దరు విద్యార్థుల మృతి..పలువురికి తీవ్ర గాయాలు**

**చెన్నై,జూలై8( వెలుతురు):**



తమిళనాడులో ఘోర ప్రమాదం చోటు-చేసుకుంది. కడలూరు జిల్లా చెమ్మంగుప్పంలో ప్రైవేట్ స్కూల్ వ్యాన్‌ను రైలు ఢీకొట్టింది. రైలు వెళ్లే సమయానికి గేటు- వేయక పోవడంతో ఈ ఘోరం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రాథమిక నివేదికల ప్రకారం 10 మందికి పైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో స్కూల్ వ్యాన్ నుజ్జునుజ్జు అయినట్లు- కనిపిస్తోంది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఘటనపై అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటినా రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. రైల్వే గేట్ కీపర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

**- మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు**

**- బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు**

**న్యూఢిల్లీ,జూలై8( వెలుతురు):**




దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

## రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

**ముంబయి,జూలై8( వెలుతురు):**




అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ. 85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ. 85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి.

విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# ఎపిలో ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

**- పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశమే**

**- అరుదైన నటుడు మన గుమ్మడి**

**- నేడు ఆయన జయంతి సందర్భంగా నివాళి**



**హైదరాబాద్,జూలై8( వెలుతురు):**

తెలుగు చలన చిత్రసీమలో ఏ పాత్రనయినా అవలీలగా పోషించి, మెప్పించ గలిగిన నటుల్లో దివంగత గుమ్మడి వెంకటేశ్వరరావుముందుండేవారు. ఆయన పోషించని పాత్ర లేదు. దశరథుడు, బలరాముడు, మహామంత్రి తిమ్మరుసు లాంటి బలమైన పాత్రలను అవలీలగా పోషించిన మహానుభావుడు గుమ్మడి. నేడు ఆయన జయంతి సందర్భంగా ఈ తరం ఆయన నటించిన పాత్రల గురించి తెలుసుకుంటే మంచిది. విలనిజంతో పాటు, తండ్రి పాత్రలకు ఆనే సాటి. రెంటిలోనూ పరకాయ ప్రవేశం చేసి ఏడిపించే సమర్థుడు ఆయన. ఆ రీవి, దర్పం చూసినా, ఆ గొంతులోంచి జాలువారే సుస్పష్టమైన తెలుగు పదాలు విన్నా ఇంకాసేపు ఆయన అలాగే తెరమీద కనబడితే బావుండుననే అనిపిస్తుంది. మాయాబజార్‌లో బలరాముడిగా అద్భుత నటన కనబర్చారు. తనకంటే వయసులో పెద్దవారైన హీరోలకు అనేక చిత్రాల్లో తండ్రిగాను, మామగాను నటించి, ఒక ముద్ర వేయించేసుకున్నాడు. నిజానికి ఆయన నటించిన ఏ చిత్రంలోనూ తన శరీరాకృతిని కోల్పోలేదన్న విషయాన్ని మనం చూడొచ్చు. చక్కని రూపంతో, కనీసం గుప్పెడు పొట్ట కూడా కనబడని అంత అందమైన తండ్రికి తనకన్నా పెద్దవారైన హీరోలు కొడుకులుగా నటిస్తూ వచ్చారు. ఎన్ఎఆర్,ఎన్టీఆర్ లాంటి వారికి తండ్రిగా, మామగా నటించిన ఘనత గుమ్మడిదే. పేద బ్రాహ్మడి వేషం వేసినా, రాజగురువుగా వేసినా ఆ పాత్ర గుమ్మడి చేయాల్సిందే. ఆయన నటనతో ఏడిపించేవాడు. సినిమా మాధ్యమానికి ఇంత శక్తి ఉంటుందా? ఇలా ఏడిపించగల ప్రతిభావంతమైన నటనను ఆయనకు ఏ దేవుడు ప్రసాదించాడన్న అనుమానమూ కలుగుతుంది. కైక వరమడిగినప్పుడు దశరథుడి ఆక్రోశం, ఆవేదన చూస్తే గుమ్మడితో పాటుగా మనకూ గుండె పట్టేస్తుంది. ఆ తండ్రిమనసు ఎంత తల్లడిల్లిపోయిందో, ఎంత వేదన అనుభవించాడో స్వయంగా తనకుతానే దశరథుడిగా మారిపోయి, తన స్వంత కుమారుణ్ణే వదులుకుంటున్నంత విషాదాన్ని అణువణువునా శరీరమంతా నింపుకుని అద్వితీయమైన నటనతో మనందరినీ ఏడిపించేస్తాడు గుమ్మడి. అదంతా దర్శకత్వ ప్రతిభ ఒక్కటే కాదు. ఆ పాత్రలన్నీ గుమ్మడి కోసమే ఉద్భవించాయి. అదే గుమ్మడి భృగుమహర్షిలా విపరీతమైన అహంకారాన్ని ప్రదర్శిస్తూ 'వెంకటేశ్వర మహాత్మ్యం' చిత్రంలో మనందరినీ ఆశ్చర్యపరుస్తాడు. ఇక దురదృష్టవశాత్తు గుండెపోటుకీ, గుమ్మడికీ లంకె పెట్టి, అనేక చిత్రాల్లో ఆయన్ని మంచాన పడెయ్యడమో, పాత్రకు మంగళం పాడయ్యడమో చేశారు దర్శకులు. దానికీ ఆయనే న్యాయం చేశారు. ఇకపోతే సమాజంలో దర్జాగా ఉండే, డాబు ప్రదర్శించే కంపెనీ ఓర్‌గా కూడా బ్లాక్ కలర్ సూటులో, చేతిలో పైపుతో గుమ్మడిని చూస్తే..ఎంత అందం, ఠీవి గోచరిస్తాయి. ఎన్ని సంవత్సరాలుగా పరిశ్రమలో ఉన్నా ఇప్పటికీ గట్టిగా నాలుగు సంభాషణల్ని కూడా తప్పుల్లేకుండానో, భావం కోల్పోకుండానో పలకగలిగే సామర్థం మాత్రం శూన్యం. కేవలం ఆకారమొకటే కాకుండా నవరసాలనూ అవలీలగా పోషించగల సహజనటుడు మాత్రం గుమ్మడి ఒక్కడే! కొందరు దర్శకులు కాస్త పక్కదారి పట్టి గుమ్మడి చేత ప్రతినాయక పాత్రల్లో నటింపజేశారు. అయితే ఆయన ఎంత కాఠిన్యాన్ని ప్రదర్శిస్తున్నా అందులో కూడా ఇమిడిపోయారు. అప్పాజీగా గుమ్మడి, కృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్..ఇంత కన్నులపంటకు ఏ భాషా ప్రేక్షకులూ నోచుకుని ఉండరేమో? అద్వితీయమైన నటన, భాషాసౌందర్యం, ఉచ్చారణాపరంగా చెవులకు హాయిగొలిపే ఆ ఇద్దరి సంభాషణలు, మూడుగంటల పాటు- విజయనగర సామ్రాజ్యంలో విహరించి వచ్చేస్తాం మనందరం. గుమ్మడి లాంటి నటుణ్ణి చూసిన తరం ఇప్పుడు అలాంటి నటులను చూడలేకపోతోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com